RNI NO. TELTEL/2022/83470 ● manasakshi.in

# మనసాక్షి
మీకోసం
తెలుగు దినపత్రిక
ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 4. సంచిక :211 | శనివారం 18 ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల: రూ.1.00 | epaper.manasakshi.in

## జాతీయ విపత్తును నివారించిన రోజు



న్యూఢిల్లీ: ఇవాళ జాతీయ విపత్తును నివారించిన రోజు అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య శక్తులు, ప్రతిపక్షాలు కలిసి జాతీయ విపత్తును నివారించాయన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జాతీయ విపత్తును అడ్డుకున్నారు. దేశ చరిత్రలో సువర్ణదినంగా ఇవాళ గుర్తుండిపోతుంది. నల్ల బిల్లులను ఓడించేందుకు ఏకమైన మిత్రపక్షాల నేతలకు ధన్యవాదాలు అని రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. లోక్‌సభలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. విపక్ష నేతలందరూ ఏకమై ఒక 'జాతీయ విపత్తును' నివారించారని సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తన సందేశంలో ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావించారు.



2వ

## సిగాచీ బాధితులను నట్టేట ముంచారు

కోటి పరిహారం హామీ ఇచ్చి మరచిన సిఎం

మరోమారు మండిపడ్డ హరీష్ రావు



2వ

## శాస్త్రిపురం ఫ్లై ఓవర్ ప్రారంభం

ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



జీహెచ్ఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ఫ్లై ఓవర్ జీహెచ్ఎంసీ నిర్మించింది.

## కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు



గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు.

2వ

- నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ జైన్‌తో చర్చించాం
- వానాకాలం లోగానే సాయిల్ టెస్టింగ్ పూర్తి
- 20న సిఎం రేవంత్ మేడిగడ్డను పరిశీలిస్తారు
- నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





2వ

## రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్ములా

ఉత్తరాది, దక్షిణాది పేరుతో విషం చిమ్ముతున్నారు

కాంగ్రెస్, బిఆర్ఎస్‌ల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

## మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి



మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో పెద్ద అవకాశం మహిళలను గౌరవించేందుకు సమిష్టిగా కృషి చేద్దాం ఎంపిలంలకు ప్రధాని మోడీ పిలుపు

2వ

# మహిళా బిల్లు వీగిపోయింది

- లోక్‌సభలో వీగిపోయిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు
- అనుకూలం 298.. వ్యతిరేకం 230
- 2029 నుంచి మహిళా రిజర్వేషన్ల అమలుకు అడ్డుకట్ట
- 22 గంటల చర్చ అనంతరం ఓటింగ్
- మూడింట రెండొంతుల మెజార్టీ లేకపోవడంతో వీగినట్లు ప్రకటించిన స్పీకర్
- తొలిసారి పార్లమెంటులో ఓడిన మోదీ సర్కారు బిల్లు
- డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులు కూడా వెనక్కు తీసుకున్న కేంద్రం
- నేడు కేంద్ర కేబినెట్ భేటీ

బిల్లు ఓడిపోవటంపై ప్రతిపక్షాలు కరతాళ ధ్వనులుచేస్తూ ఆనందం వ్యక్తంచేశాయి. మహిళలకు దక్కాల్సిన హక్కులను వారికి అందించడానికి ఇకముందు కూడా ప్రయత్నిస్తూనే ఉంటామని అధికారపక్షం ప్రకటించింది. ”



దిల్లీ:ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్న ఎంపీలుచట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల ప్రక్రియకు మళ్లీ అడ్డుకట్ట పడింది. రాజ్యాంగ సవరణ బిల్లును ఆమోదింపజేసి 2029 నుంచే రిజర్వేషన్లను అమల్లోకి తేవాలనుకున్న కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలించలేదు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు 298-230 ఓట్ల తేడాతో వీగిపోయింది. శుక్రవారం రాత్రి 7.19 గంటలకు సభలో ఓటింగ్‌కు పెట్టిన ఈ బిల్లు 2/3వంతు మెజార్టీ సాధించలేకపోయింది. సభకు హాజరై ఓటింగ్‌లో పాల్గొన్న 528 మందిలో 298 మంది అనుకూలంగా, 230 మంది వ్యతిరేకంగా ఓటేయడంతో అవసరమైన 2/3వంతు మెజార్టీ రాలేదని, అందువల్లే దానిపై తదుపరి కార్యాచరణ చేపట్టడంలేదని స్పీకర్ ఓంబిర్లా ప్రకటించారు.

# ఒక ఎంపీ లక్షల మంది సమస్యలను ఎలా వినగలరు?



అలా చేస్తే మద్దతిస్తారా..?మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా? ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50శాతం పెంచుతారా? అని కాంగ్రెస్ సీనియర్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. దీనికి అమిత్ షా బదులిస్తూ.. 50శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకొని వస్తామని.. బిల్లుకు మద్దతిస్తారేమో చెప్పాలని అమిత్ షా స్పష్టం చేశారు.

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై కొనసాగిన సుదీర్ఘ చర్చ ముగిసింది. వీటిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా (రూఎత్ రాష్ట్రుష్ట్ర) సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళు తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. అని అమిత్ షా పేర్కొన్నారు.

**మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల ఓటర్లు..**

“మల్కాజ్‌గిరిలో దాదాపు 30లక్షల మందికిపైగా ఓటర్లు ఉండగా.. దిల్లీ, బెంగళూరు, గాజియాబాద్‌లో 20లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. డీలిమిటేషన్ తర్వాత ఆయా చోట్ల రెండు సీట్లు వస్తాయి. దీనివల్ల సభ్యులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది. 1972లో ఇందిరా గాంధీ ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. ఇన్నాళ్లపాటు సీట్ల సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే” అని కాంగ్రెస్‌పై అమిత్ షా విరుచుకుపడ్డారు. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలని అన్నారు.

**ఉత్తరాది.. దక్షిణాది కాదు..**

“ఉత్తరాది.. దక్షిణాది.. ఆ ప్రాంతం.. ఈ ప్రాంతం అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. దేశమంతా ఒక్కటే. ఉత్తర, దక్షిణ భేదాలు చూపి దేశాన్ని ముక్కలు చేస్తామంటే కుదరదు. దక్షిణమే కాదు.. కేంద్రపాలిత ప్రాంతాలకు సైతం దేశంపై అంతే అధికారం ఉంటుంది. ప్రాంతాలకు అతీతంగా ఈ సభలోని సభ్యులందరికీ సమాన అధికారం ఉంటుంది” అని అమిత్ షా పేర్కొన్నారు.

> “మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరు? నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించాం”



2వ

## రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

ప్రజలకు నాణ్యమైన మద్యం సరఫరా

జగన్ హయాంలో కల్తీ మద్యానికి 30వేల మంది మృతి

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడి



2వ

## ప్రతిష్టకు భంగం కలిగేలా పోస్టులు పెడితే ఎలా?



## ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

టెహ్రాన్: ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. హర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచినట్లు ప్రకటించింది. ఇజ్రాయిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్టు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది. అంతర్జాతీయ వాణిజ్య రవాణాకు కీలకమైన ఈ జలమార్గంలో వాణిజ్య నౌకల ప్రయాణాలకు మార్గం సుగమమైంది. ఇరాన్, ఇతర దేశాల మధ్య వాణిజ్య సంబంధాలపై ప్రభావం చూపే ఈ జలమార్గంపై.. కొన్ని నెలలుగా వివాదాలు కొనసాగుతున్నప్పటికీ, కాల్పుల విరమణ సమయం ముగిసేవరకూ.. యథావిధిగా వాణిజ్య రవాణా కొనసాగించవచ్చని ఇరాన్ స్పష్టం చేసింది.

# కాళేశ్వరంపై ఎలాంటి దురుద్దేశ్యం లేదు



న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డికి, తమ ప్రభుత్వానికి ఎలాంటి దురుద్దేశం లేదని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి మేడిగడ్డ బ్యారేజ్‌ను పరిశీలిస్తామని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ మీడియాతో మాట్లాడారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్‌తో కాళేశ్వరం ప్రాజెక్టు, మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతులు, పునరుద్ధరణపై చర్చించామని తెలిపారు. గోదావరి వరదలు వచ్చేలోగా సాయిల్ టెస్టింగ్, డిజైన్లు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంపై కేసీఆర్ హయాంలో చేసిన పొరపాటు తెలంగాణ ప్రజలకు తెలుసునని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ హయాంలో కాళేశ్వరాన్ని నిర్మించారని, అది కూలిపోయిందని అన్నారు. కాళేశ్వరంపై దాదాపు రూ.97 వేల కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఆ ప్రాజెక్టు నిర్మించారని తెలిపారు. కాళేశ్వరంపై ప్రతి ఏడాది రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. ప్రజాధనం ఉపయోగించడంతోనే దాన్ని ఎలా రిపేర్ చేయాలో ఆలోచించి ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజలు అన్నీ విషయాలు గమనిస్తున్నారని అన్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మార్గదర్శకాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ డ్యామేజ్ సాయిల్ టెస్ట్, డిజైన్ల ఖర్చులను కాంట్రాక్ట్ సంస్థలే భరిస్తాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# 2023లోనే ఆమోదించిన బిల్లును అమలు చేయండి



న్యూఢిల్లీ:ఇప్పటికే 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని, దానినే అమలు చేయాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ప్రస్తుతం ప్రతిపాదించిన బిల్లు మహిళల సాధికారత కోసం పెట్టింది కాదని విమర్శించారు. ఈ బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. అంతగా కావాలంటే పాత మహిళా రిజర్వేషన్ల బిల్లును రద్దు చేసి.. ఇప్పుడు కొత్తగా మళ్లీ తీసుకురావాలని కేంద్రానికి సూచించారు. లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. మహిళా బిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే ప్రయత్నం జరుగుతోంది. అంతగా కావాలంటే పాత బిల్లును రద్దు చేసి.. మళ్లీ తీసుకురండి. మేం ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా మద్దతిస్తాం. బీసీ, దళితులు, మైనార్టీలు, మహిళల పట్ల ఈ బిల్లు క్షమించరాని, క్రూరమైన చర్య. ఓబీసీ సోదరుల నుంచి అధికారం లాక్కునే ప్రయత్నం జరుగుతోందన్నారు. కులగణన ప్రారంభమైందని హోంమంత్రి అమిత్ షా చెప్పారు. ఇప్పుడు కులగణనతో సంబంధం లేకుండా డీలిమిటేషన్ ఎందుకు జరుగుతోందని, విపక్షాలన్నీ దీన్ని ఓడిస్తాయని రాహుల్ గాంధీ అన్నారు. న్యాయవ్యవస్థ, ప్రైవేటు రంగం వంటి కీలక రంగాల్లో ఓబీసీలు, దళితులు ఎక్కడున్నారు? దేశ అత్యున్నత బ్యూరోక్రసీలో వీరు ఎక్కడున్నారు? ఓబీసీలకు అధికారం, భాగస్వామ్యం ఇచ్చేందుకు భాజపా సిద్ధంగా లేదు. తన ప్రాబల్యం తగ్గిపోతోందన్న భయం ఆ పార్టీకి పట్టుకుంది. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలను భాజపా గౌరవించడం లేదని రాహుల్ ధ్వజమెత్తారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తూ.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా మోదీని పరోక్షంగా ఇంద్రజాలికుడంటూ రాహుల్ వ్యాఖ్యానిం చడం సభలో గందరగోళానికి కారణమైంది. దీనిపై స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేయగా.. భాజపా సభ్యులు కూడా రాహుల్ తీరుపై మండిపడ్డారు. ప్రధాన మంత్రిని అవమానిస్తున్నారని, ఇందుకు రాహుల్ వెంటనే క్షమాపణ చెప్పాలని కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, కిరణ్ రిజిజు డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ద్వారా దేశంలో కులగణన డిమాండ్‌ను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. 'ఈ బిల్లు ఆమోదం పొందదని బీజేపీకి కూడా తెలుసు. వాళ్లంత తెలివతక్కువ వాళ్లు కాదు. ఈ బిల్లును విపక్షంలోని ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తారని వాళ్లకు తెలుసు. అయినా ప్రధాని రెండు సందేశాలు పంపాలనుకున్నారు. ఇందులో మొదటిది.. దేశ ఎలక్టోరల్ మ్యాప్‌ను ఆయన మార్చాలను కున్నారు. రెండవది.. తాను మహిళా పక్షపాతినని మరోసారి చాటిచెప్పాలని అనుకున్నారు. బాలాకోట్ మెజిషియన్, డీమోనిటైజేషన్ మెజియన్, సిందూర్ మెజిషియన్ అక్షస్మాత్తుగా పట్టుబడ్డారు' అని రాహుల్ వ్యాఖ్యానించారు.ప్రధానమంత్రిని ఉద్దేశించి రాహుల్ చేసిన వ్యాఖ్యలపై పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రధానిపై అభ్యంతరకరమైన భాష వాడటాన్ని తప్పుపట్టారు. బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ ప్రస్తావనతో దేశాన్ని, మిలటరీని అవమానపరుస్తున్నారని అన్నారు. దేశ ప్రధానమంత్రి గురించి విపక్ష నేత ఇలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని, ఆ వ్యాఖ్యాలను రికార్డులను నుంచి తొలగించాలని స్పీకర్ ఓం బిర్లాను రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కోరారు. అందుకు స్పీకర్ అంగీకరించారు.

# మనస్సాక్షిగా మహిళా బిల్లుకు మద్దతు ఇవ్వండి



న్యూఢిల్లీ: పార్లమెంటులో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ల బిల్లుకు మద్దతివ్వాలని ఎంపీలకు ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. పార్లమెంట్ సభ్యులంతా తమ మనస్సాక్షికి అనుగుణంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని మహిళా శక్తిని గౌరవించడానికి ఇదో గొప్ప అవకాశమని ఆయన కొనియాడారు. మహిళలకు తగిన హక్కులను కల్పించడంలో అందరం సమష్టిగా చరిత్ర సృష్టించాలన్నారు. ఏకాభిప్రాయంతో ఈ సవరణను ఆమోదించాలని, దేశ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని ఎక్స్ వేదికగా ప్రధాని కోరారు. 'నేను ఎంపీలందరినీ కోరేది ఒక్కటే.. మీ ఇంట్లోని తల్లిని, సోదరిని, కుమార్తెను, భార్యను గుర్తుంచుకుని.. మీ మనస్సాక్షి చెప్పిందే వినండి. దేశ మహిళలకు సాధికారత కల్పించడం అనేది ఒక గొప్ప అవకాశం. వారికి కొత్త అవకాశాలను దూరం చేయకండి. ఈ సవరణ ఏకాభిప్రాయంతో ఆమోదం పొందితే.. దేశంలో మహిళా శక్తి మరింత బలోపేతమవుతుంది. ఫలితంగా.. దేశ ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. రండి.. ఈ రోజు మనమందరం కలిసి చరిత్ర సృష్టిద్దాం' అని మోదీ పిలుపునిచ్చారు. మహిళలకు వారి హక్కులు ఇచ్చేందుకు సమయం ఆసన్నమైందని అంతకముందు జరిగిన చర్చ సందర్భంగా మోదీ ప్రసంగించారు. నారీ శక్తి వందన్ అధినియమ్‌కు చేసిన సవరణలపై పార్లమెంటులో సవివరమైన, సుదీర్ఘ రీతిలో చర్చ జరుగుతోందన్నారు. ఇప్పటివరకు జరిగిన చర్చలో సదరు బిల్లుపై ఉన్న అపోహలను తొలగించామని, సభ్యుల సందేహాలన్నింటినీ నివృతి చేశామని ఆయన తెలిపారు. ఇది చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్య అని, దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్‌ను రాజకీయం చేశారని, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సిన సమయం ఆసన్నమైందని స్పష్టం చేశారు. ఈ బిల్లు లోక్‌సభలో ఓటింగ్‌కు రానున్న నేపథ్యంలో ఎంపీలంతా సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు మోదీ. సభ్యులు సున్నితంగా వ్యవహరించాలని, 'నారీ శక్తి' మనోభావాలను దెబ్బతీయవద్దని కోరారు.

నారీ శక్తి వందన్ అధినియమ్‌కు సవరణలు చేసే విషయంపై పార్లమెంట్‌లోచర్చ జరుగుతోంది. నిన్నరాత్రి ఒంటిగంట వరకు చర్చ నడిచింది. బిల్లుల విషయంలో ఉన్న అపోహలను తొలగించేలా ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. నాలుగు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ బిల్లుపై ఎన్నో రాజకీయాలు జరిగాయి. దేశ జనాభాలో సగ భాగంగా ఉన్నవారు తమ హక్కులను పొందడానికి సమయం ఆసన్నమైంది. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారికి ప్రాతినిధ్యం లేకపోవడం సరికాదు. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు నా విన్నపం ఒక్కటే. పూర్తి పరిశీలన తర్వాత మహిళా రిజర్వేషన్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకొని ఓటు వేయండి' అని ప్రధాని కోరారు. మహిళా శక్తికి సేవచేయడానికి, వారిని గౌరవించేందుకు ఇదొక అద్భుత అవకాశం. మహిళలకు కొత్త అవకాశాలను దూరం చేయొద్దు. చరిత్ర సృష్టించేందుకు ఈ రోజు మనమంతా ఏకమవుదాం' అని 'ఎక్స్'లో పిలుపునిచ్చారు.

# రేవంత్‌ది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా



న్యూఢిల్లీ: దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గకుండా డీలిమిటేషన్ ప్రక్రియ జరుగుతోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. కొత్త నాయకత్వానికి అవకాశం వస్తుందని ప్రతిపక్షాలు డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నాయని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అన్ని రాష్ట్రాలకు సమానంగా సీట్ల పెంపు నిర్ణయం తీసుకుంటే.. తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారు. డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్లకు ఎంఐఎం వ్యతిరేకం. ఈ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను కలిపింది ఎంఐఎం పార్టీయే. సీఎం రేవంత్‌రెడ్డిది హైబ్రిడ్ ఫార్ములా కాదు.. అది అసదుద్దీన్ ఓవైసీ ఫార్మాలా అని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. అలాగే మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. విపక్షాలు రాజకీయ దురుద్దేశంతో, ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నాయని ఆయన మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలును అడ్డుకోవాలనే తప్పుడు ఆలోచనతో ప్రతిపక్షాలు రాజకీయ విమర్శలు చేస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందంటూ అపోహలు సృష్టించడం సరికాదని ఆయన హితవు పలికారు. ప్రతిపక్షాలు పార్లమెంట్ సాక్షిగా పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నాయని, ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం వారి రాజకీయ ప్రయోజనాల కోసమేనని ధ్వజమెత్తారు.

దక్షిణ భారతదేశానికి న్యాయం చెయ్యడమే మోదీ ఫార్ములా. న్యాయమా, అన్యాయమా అనే దానిపై చర్చకు సిద్ధమా? అసదుద్దీన్ హైబ్రిడ్ ఫార్ములా ఇది, రేవంత్ రెడ్డి ఫార్ములా కాదు. మజ్లిస్ పార్టీ మహిళ రిజర్వేషన్లకు వ్యతిరేకం. ఈ పార్టీ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ను కలిపింది. కాంగ్రెస్ ప్రభుత్వం మజ్లిస్ పార్టీకి లొంగిపోయి పనిచేస్తోంది. 360 మంది తెలంగాణ ఉద్యమకారులను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. తెలంగాణ చివరి దశ ఉద్యమంలో 1200 మంది ఆత్మ బలిదానం చేసుకున్నారు. పార్లమెంట్లో బిల్లు పెట్టినప్పుడు కాంగ్రెస్ ఎంపీలే కారం పొట్లాలు, పెప్పర్ స్ప్రేలు కొట్టారు. తెలంగాణ విభజనపై ఎంపీ తేజస్వి సూర్య చేసిన తన వ్యాఖ్యలు తప్పు అయ్యాయని ఒప్పుకున్నారు. మహిళ రిజర్వేషన్, నియోజకవర్గాల పెంపు బిల్లును అడ్డుకునేవారు చరిత్రహీనులుగా మిగిలిపోతారు. దక్షిణాది రాష్ట్రాలకు నరేంద్ర మోదీ న్యాయం చేస్తున్నారని అన్నారు.

# సిగాచీ బాధితులను నట్టేట ముంచారు



హైదరాబాద్: సిగాచి ప్రమాద బాధితులకు ఇచ్చిన హామీని కూడా నిలుపుకోలేక తన అసమర్థతను సీఎం రేవంత్ రెడ్డి మరోసారి చాటుకున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. నాడు కోటి రూపాయల సాయం అంటూ సిగాచి బాధితులను నమ్మబలికి అందులో సగం కూడా వారికి చేర్చని రేవంత్ రెడ్డి నయవంచనలో తనను మించినవారు లేరని నిరూపించుకున్నారని అన్నారు. ఆ పూటకు మాటలు చెప్పడం.. ఆ తర్వాత తాను చెప్పిన మాటలకే విలువ ఇవ్వకపోవడం రేవంత్ రెడ్డికే చెల్లిందని విమర్శించారు. సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది అమాయక కార్మికులు ప్రాణాలు కోల్పోతే, ఆ బాధితుల కుటుంబాలను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని అన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్, దామోదర రాజనర్సింహ.. మృతదేహాల సాక్షిగా ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ఇస్తామని ఆర్భాటంగా ప్రకటించారని తెలిపారు. కానీ ఇదంతా కంటితుడుపు చర్యే అని, బాధితులకు జరిగిన న్యాయం శూన్యమని ప్రభుత్వం అసెంబ్లీలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంతో తేటతెల్లమైందని పేర్కొన్నారు. యాజమాన్యం, ప్రభుత్వం కుమ్మక్కై పరిహారం లెక్కల్లో చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని హరీశ్‌రావు అన్నారు. ప్రభుత్వం అసెంబ్లీలో సమర్పించిన అధికారిక లెక్కల ప్రకారం, 54 మంది బాధితులకు కలిపి ఇప్పటివరకు చెల్లించిన రూ. 24.51 కోట్లను విభజించి చూస్తే, ఒక్కో కార్మికుడి కుటుంబానికి సగటున అందిన పరిహారం కేవలం రూ. 45.40 లక్షలు మాత్రమే అని తెలిపారు. అంటే ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన కోటి రూపాయల పరిహారంలో ఇంకా ఒక్కో కుటుంబానికి దాదాపు రూ. 54.60 లక్షల చొప్పున, మొత్తంగా రూ. 29.48 కోట్ల బకాయిని ఈ ప్రభుత్వం ఎగ్గొట్టి బాధితులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ పేద బాధిత కుటుంబాలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. ఇక్కడ మరో మోసం దాగుందని విమర్శించారు. యాజమాన్యం తాము 40 నుంచి 42 లక్షలు ఇస్తున్నామని కోర్టుల ముందు ఒప్పుకుందని చెప్పారు. అసలు నిజమేంటంటే, వారు సొంతంగా ఇచ్చిన 25 లక్షలకు.. కార్మికులు చనిపోవడం వల్ల చట్టబద్ధంగా వారికి రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, లైఫ్ ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కలుపుకుని ఈ లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, యాజమాన్య అమానవీయతకు, దిగజారుడుతనానికి పరాకాష్ట అని మండిపడ్డారు. అంతేకాదు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయిన కార్మికుల వైద్య ఖర్చులను కూడా ఈ అరకొర పరిహారంలోనే కోత విధించడం దారుణమని అన్నారు. ఇక ప్రమాదంలో కాలి బూడిదై ఆచూకీ దొరకని 8 మంది కార్మికుల కుటుంబాలను డెత్ సర్టిఫికెట్ల కోసం నెలల తరబడి ఆఫీసుల చుట్టూ తిప్పించుకున్న దుర్మార్గ ప్రభుత్వం ఇది అని విమర్శించారు. ఇది కేవలం ఒక ప్రమాదం కాదు, యాజమాన్యం నిర్లక్ష్యంతో జరిగిన సామూహిక హత్య అని హరీశ్‌రావు అన్నారు. ఫ్యాక్టరీలో భద్రతా ప్రమాణాలు గాలికొదిలేశారని విచారణలో ఆధారాలతో సహా స్పష్టంగా తేలిందని చెప్పారు. బాధితుల పక్షాన హైకోర్టులో కేసు వేసి, న్యాయస్థానం మొట్టికాయలు వేస్తే తప్ప పోలీసులు కదలలేదని హరీశ్‌రావు తెలిపారు. తూతూ మంత్రంగా ఎండీని అరెస్టు చేయడం, వెంటనే ఆయన బెయిల్ మీద బయటకు వచ్చేలా పరోక్షంగా సహకరించడం చూస్తుంటే.. ప్రభుత్వానికి, కంపెనీ యాజమాన్యానికి మధ్య ఉన్న లోపాయికారీ ఒప్పందాలు ఏమిటో అర్థం అవుతూనే ఉందన్నారు.

# శాస్త్రిపురం ఫ్లై ఓవర్ ప్రారంభం



హైదరాబాద్: హైదరాబాద్ నగర అభివృద్ధిలో కీలక అడుగుపడింది. నగరంలో మరో ఆర్‌వోబీ ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. శుక్రవారం శాస్త్రిపురం రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ 71 కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. సుమారు 490 మీటర్ల పొడవుతో, నాలుగు లైన్లలో ఫ్లై ఓవర్ జీహెచ్ఎంసీ నిర్మించింది. జీహెచ్ఎంసీ, సౌత్ సెంట్రల్ రైల్వేల సమన్వయంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారు. శాస్త్రిపురం ఫ్లై ఓవర్ అందుబాటులోకి రావడంతో మైలార్ దేవ్‌పల్లి నుంచి ఫలక్‌నుమా మార్గంలో ప్రయాణం సులభతరం అయింది. ఉద్దమ్‌గడ్డ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద ఏర్పడే ట్రాఫిక్ జామ్‌కు చెక్ పడనుంది. ప్రయాణ సమయం కూడా చాలా వరకు తగ్గనుంది. ఈ ్గ÷÷-లఓల్గ÷వర్ ద్వారా మైలార్‌దేవ్‌పల్లి, వ్టటెపల్లి, ఫలక్‌నుమా, ఆర్టీసీ బస్ డిపో

# విమానాశ్రయ పరిధిలో నాయిస్ జోన్ ఎత్తివేత

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ÷ుమానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాయిస్ జోన్ ప్రభావిత ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం ఇప్పుడు మరింత స్పష్టతనిచ్చింది. నాయిస్ జోన్ కిందకు వచ్చే ప్రాంతాల్లో భవనాల ఎత్తు, రకానికి సంబంధించి గతంలో ఉన్న కొన్ని అడ్డంకులను తొలగించారు. విమానాల శబ్దం వల్ల నివాసితులకు ఇబ్బంది కలగకుండా, భవన నిర్మాణంలో ధ్వని నిరోధక ప్రమాణాలను పాటించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఆటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి భవనాలు నిర్మించవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఉత్తర్వుల వల్ల ఎయిర్‌పోర్ట్ సమీపంలోని ప్రాంతాల్లో భూముల విలువ పెరగడంతో పాటు, నిర్మాణ రంగంలో పారదర్శకత పెరుగుతుంది. నిబంధనల్లో స్పష్టత రావడం వల్ల మున్సిపల్ అధికారుల వద్ద ప్లాన్ అప్రూవల్స్ త్వరగా పొందే అవకాశం ఉంది. గతంలో నాయిస్ జోన్ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యేవి. తాజా సవరణలతో ఆ సమస్యలు తొలగిపోనున్నాయి. శంషాబాద్, పరిసర ప్రాంతాల్లో కొత్త వెంచర్లు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి ఈ జీవో మార్గం సుగమం చేస్తుంది. విమానాశ్రయ పరిసరాల నియంత్రణ, పౌర భద్రతను సమన్వయం చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న తరుణంలో, ఇలాంటి సవరణలు నగరం అన్ని వైపులా విస్తరించడానికి దోహదపడతాయి. భవన యజమానులు, డెవలపర్లు ఈ కొత్త జీవో ప్రకారం తమ నిర్మాణ ప్రణాళికలను రూపొందించుకోవాలని అధికారులు సూచించారు.

## విమానాశ్రయ పరిధిలో నాయిస్ జోన్ ఎత్తివేత

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ÷ుమానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాయిస్ జోన్ ప్రభావిత ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం ఇప్పుడు మరింత స్పష్టతనిచ్చింది. నాయిస్ జోన్ కిందకు వచ్చే ప్రాంతాల్లో భవనాల ఎత్తు, రకానికి సంబంధించి గతంలో ఉన్న కొన్ని అడ్డంకులను తొలగించారు. విమానాల శబ్దం వల్ల నివాసితులకు ఇబ్బంది కలగకుండా, భవన నిర్మాణంలో ధ్వని నిరోధక ప్రమాణాలను పాటించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో
, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఆటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి భవనాలు నిర్మించవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది.

## రాష్ట్రంలో ఎక్సైజ్ పాలసీలో మార్పులు

గుంటూరు: రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం నియంత్రణ, నాణ్యత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో నాసిరకం మద్యం సేవించి అనేక మంది అనారోగ్యానికి గురయ్యారని, దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో సరైన బ్రాండ్లు అందుబాటులో లేక ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకుని తాగాల్సి వచ్చిందని విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద మద్యం స్కామ్ వైసీపీ ప్రభుత్వంలోనే జరిగిందని, దాదాపు రూ.3,500 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, చిత్తూరు ప్రాంతాల్లో అత్యాధునిక ల్యాబ్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. మద్యం నాణ్యతను పరీక్షించి, ప్రజలకు హానికరంగా ఉన్న బ్రాండ్లను పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. ప్రజలు విచ్చలవిడిగా మద్యం సేవించకుండా ఉండేందుకు వైన్ షాపుల్లో ప్రత్యేక గదుల (రూమ్) అనుమతులు కూడా ఇచ్చామని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మద్యం విధానంలో మరిన్ని మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## ప్రతిష్టకు భంగం కలిగేలా పోస్టులు పెడితే ఎలా?

అమరావతి: ఇతరుల గౌరవ ప్రతిష్ఠలను దెబ్బతీసే హక్కు ఎవరికీ లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. వైసీపీ సోషల్ మీడియా మాజీ ఇన్‌చార్జ్ సజ్జల భార్గవ్ రెడ్డి , ఇతర నిందితులది ఆనాగరిక, ఆటవిక ప్రవర్తన అని ఆగ్రహించింది. ఈ క్రమంలో భార్గవ్ రెడ్డిపై న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తనపై జారీ చేసిన ఎల్ఓసీని రద్దు చేయాలని కోరుతూ సజ్జల భార్గవ్ రెడ్డి వేసిన పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రుల కుటుంబ సభ్యుల ప్రతిష్ఠకు భంగం కలిగించే పోస్టులు ఎలా పెడతారని న్యాయస్థానం ప్రశ్నించింది. వాక్ స్వాతంత్రం, భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు పరిమితులు ఉన్నాయని హైకోర్టు స్పష్టం చేసింది. దర్యాప్తును సక్రమంగా చేసి నిందితులకు శిక్షపడేలా చేయాలని పోలీసులను ఆదేశించింది. దర్యాప్తునకు సహకరించాలని పిటిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. కోరినప్పుడు విచారణకు హాజరు అవుతానని అఫిడవిట్ వేయాలని న్యాయస్థానం ఆదేశించింది.

## బిజెపి ఎంపీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం..!

**జహీరాబాద్, ఏప్రిల్ 17,మనసాక్షి**



తెలంగాణ ఏర్పాటుపై కర్ణాటక బీజేపీ యంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం తీవ్రంగా ఖండించారు. శుక్రవారం తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. ఒక ఎంపీగా ఉండి బాధ్యత మరచి ప్రాంతీయ భావోద్వేగాలను రెచ్చగొట్టడం సరికాదన్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విభజనను భారత,పాకిస్థాన్ విభజనతో పోల్చడం తగదు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనేది అన్ని వర్గాల ప్రజల దీర్ఘకాల పోరాట ఫలితమే, రాజ్యాంగ ప్రకారం ప్రజాస్వామ్య బద్దంగా ఏర్పడిందే తెలంగాణ రాష్ట్రం.తెలంగాణ ఉద్యమాన్ని విద్వేషపూరిత పాకిస్థాన్ విభజనతో పోల్చడం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్నీ దెబ్బతీసేలా ఉందన్నారు బీజేపీ ఎంపీ తేజస్వి సూర్యను పార్టీ నుండి సస్పెండ్ చేయాలన్నారు.ఒక పార్లమెంట్ సభ్యుడిగా ఉండడానికి అనర్హుడు వెంటనే తన ఎంపీ పదవికి రాజీనామా చేసి తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు క్షమపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## అత్యవసర చికిత్సకు సీఎం సహాయ నిధి భరోసా



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీకి చెందిన మహ్మద్ సోహైల్ కు అత్యవసర వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) ద్వారా రూ. 50,000 ఆర్థిక సహాయం మంజూరు అయింది.సహాయానికి సంబంధించిన సిఎంఆర్ఎఫ్ ఎల్ ఓ సి మంజూరి పత్రాన్ని ఎమ్మెల్యే గాంధీ శు క్రవారం మాజీ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లతో కలిసి అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజలకు గొప్ప వరమని తెలిపారు. ఆర్థిక స్థోమత లేక చికిత్స పొందలేని నిరుపేదలకు నిధి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని పేర్కొన్నారు.ప్రజాక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని ఆయన అన్నారు. ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఆపన్నహస్తంలా సహాయం అందిస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్సీ అమలు కోసం నల్ల బ్యాడ్జిలతో నిరసన

**కంగ్టి, ఏప్రిల్ 17,మన సాక్షి :**



ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో శు క్రవారం కంగ్టి తహసిల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. అనంతరం తహసిల్దార్ గంగభవానికు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా కిఫాయత్ అలీ, సంగ్ శెట్టి, యశ్వంత్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. పీఆర్సీ అమలుతో పాటు ఇతర డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## బ్రహ్మోత్సవాల వేళ నీటి కష్టాలు





- ఆదుకున్న కొరివి జగన్నాథ రెడ్డి

**మదనపల్లి, ఏప్రిల్ 17,మన సాక్షి :**

తెట్టు వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కురబలకోట మండలంలోని మంద్యంవారిపల్లి, కొరివివారిపల్లి గ్రామాల్లో ఒక్కసారిగా తాగునీటి మోటార్లు కాలిపోవడంతో తీవ్ర నీటి సమస్య తలెత్తింది. పండగ సందడి మధ్యే తాగునీటి కొరత ఏర్పడటంతో గ్రామాల్లో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఇళ్లలో పండగ ఏర్పాట్లు, వంటలు, అతిథుల రాకతో ఉత్సాహం నెలకొన్న సమయంలో నీరు లేకపోవడంతో గ్రామ మహిళలు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. నీళ్లు లేకపోతే ఇల్లు కాదు… పూట కూడా గడవదు అంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిని గుర్తించిన తెట్టు ఆలయ కమిటీ మాజీ చైర్మన్, వైఎస్ఆర్ సీపీ నాయకులు కొరివి జగన్నాథ రెడ్డి వెంటనే స్పందించారు. గ్రామ ప్రజల ఇబ్బందులను తెలుసుకుని తన సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా రెండు గ్రామాలకు తాగునీటిని సరఫరా చేశారు. సమయానికి అందిన ఈ సహాయంతో గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. పండగ పూట నీటి కష్టాలు తొలగిపోవడంతో మహిళలు, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

# దొడ్డిపల్లెలో ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**రామసముద్రం,ఏప్రిల్ 17,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలం కురిజలగ్రామ పంచాయతీ దొడ్డి పల్లె గ్రామంలో డాక్టర్ బి. అంబేద్కర్ విగ్రహాన్ని హై కోర్టు మాజీ జడ్జి, అడ్వొకెట్ జడశ్రావణ్ కుమార్ కర్ణాటక రాష్ట్రం ములభాగల్ డైనమిక్ ఎమ్మెల్యే సంవృద్ధి మంజునాథ్,పుంగనూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఏపీ కాంగ్రెస్ నాయకులు మురళి యాదవ్ కలిసి ఘనంగా ఆవిష్కరణ చేశారు.వీరిని బానసంచాలు కాలుస్తూ డప్పువాయిద్యాలు, గజ మాలలతో ఘనంగా స్వాగతం పలికి మహిళలు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు, గ్రామస్థులు దొడ్డిపల్లె అంబేద్కర్ యువసేన, మండల కేంద్ర అంబేద్కర్ సంఘ నాయకులు, యువత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ ప్రముఖులు పాల్గొన్నారు. ములభాగల్ ఎమ్మెల్యే సంవృద్ధి మంజునాథ్ మాట్లాడుతూ మీమండలం పక్కనే జన్మించానని శ్రీనివాసపురం తాలుక లో ఒక సాధారణ కుటుంబములో జన్మించానని ఒకరి ఇంటిలో ఉండి చదువుకొని ఇతర దేశాలకు వెళ్లి అక్కడ కొన్ని సంవత్సరాలు ఉండి తిరిగి బెంగళూరు వచ్చి 200 మందితో చిన్న చిన్న బిజినెస్ లు పెట్టి ములభాగల్ ఎమ్మెల్యే అయ్యానని ప్రతి ఒక్కరికి ఒకటే చెపుతున్న బాగా చదివి కష్టపడి పైకి రావాలని, ఎవ్వరో ఇస్తారని మనం ఆశించుకోరాధని మనం కష్ట పడి పైకి రావాలని,ఉన్నతమైన పదవిలో ఉంటే ప్రతిఒక్కరూ గౌరవం ఇస్తారన్నారు. ఏపీ రాష్ట్ర మాజీ హైకోర్ట్ జడ్జి, అడ్వకెట్ నాయకులు మాట్లాడు తూ అంబేద్కర్ కేవలం ఒక కులానుకో, వర్గానికో పరిమితమైన నాయకుడు కాదు, ఆయన దేశం గర్వించదగ్గ గొప్ప మేధావి ఆయన ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి, సామాజిక న్యాయం కోసం పోరాడిన మహాను భావుడు అంబేద్కర్ అని అన్నారు. మురళీ యాదవ్ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు నన్ను ఆహ్వానంపలికి నందుకు దొడ్డిపల్లె గ్రామప్రజలకు, మండలకేంద్ర అంబేద్కర్ యువతకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జడశ్రావణ్ కుమార్, ఎమ్మెల్యే సంవృద్ధి మంజునాథ్, గొల్లపల్లె జగదీశ్, మండల అంబేద్కర్ యువసేన, దొడ్డిపల్లె గ్రామస్థులు, భాస్కర్, అంబరీష్, శేషు, నరసింహులు, పురుషోత్తం మెకానిక్ వెంకటేష్,భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై హృషికేశవరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్త్ నిర్వహించారు.

## హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో భారీ అక్రమాల పై చర్యలు తీసుకోవాలి

**ఆమనగల్లు,ఏప్రిల్ 17,మన సాక్షి:**




ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు కావాలి శ్రీశైలం ఆరోపించారు.ఆమనగలు పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ కార్యాలయానికి ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు కావాలి శ్రీశైలం శుక్రవారం కార్యాలయంలోని సిబ్బందిని ఆధారాలతో ప్రశ్నించాగా గ్యాస్ ఏజెన్సీ మేనేజర్ వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏజెన్సీ నుండి 5 కిలోమీటర్ల పరిధిలో గ్యాస్ సిలిండర్లను ఉచితంగా డెలివరీ చేయాల్సి ఉండగా వాటిని పూర్తిగా పట్టించుకోకుండా మేనేజర్ పురేందర్ శెట్టి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా ప్రతి సిలిండర్ డెలివరీ సమయంలో ప్రజల నుండి అదనంగా రూ.50 నుండి రూ.60 వరకు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో అక్రమాలకు పాల్పడుతున్న గ్యాస్ ఏజెన్సీపై కఠిన చర్యలు తీసుకొని వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ అక్రమాలను బయటపెడుతున్నాననే కారణంతోనే మేనేజర్ పురేందర్ శెట్టి తనపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని శ్రీశైలం ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జాతీయ విపత్తును నివారించిన రోజు

న్యూఢిల్లీ, ఇవాళ జాతీయ విపత్తును నివారించిన రోజు అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య శక్తులు, ప్రతిపక్షాలు కలిసి జాతీయ విపత్తును నివారించాయన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జాతీయ విపత్తును అడ్డుకున్నారు. దేశ చరిత్రలో సువర్ణదినంగా ఇవాళ గుర్తుండిపోతుంది. నల్ల బిల్లులను ఓడించేందుకు ఏకమైన మిత్రపక్షాల నేతలకు ధన్యవాదాలు అని రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. లోక్‌సభలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. విపక్ష నేతలందరూ ఏకమై ఒక 'జాతీయ విపత్తును' నివారించారని సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తన సందేశంలో ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావించారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చిరస్థాయిగా నిలిచిపోయే ఒక మరపురాని రోజని సీఎం అభివర్ణించారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడంపై రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య శక్తుల ఐక్యతే ఈ విజయాన్ని సాధించిందని తెలిపారు. ఈ బిల్లులను 'నల్ల బిల్లులు'గా పేర్కొంటూ.. వీటిని ఓడించేందుకు కఠిన పరిస్థితుల్లోనూ సాహసంతో నిలబడినందుకు విపక్ష కూటమిలోని మిత్రపక్షాల నాయకులకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోరాటంలో అండగా నిలిచిన దేశంలోని ప్రముఖ రాజకీయ నాయకులందరినీ సీఎం రేవంత్ రెడ్డి పేరుపేరునా ప్రస్తావించారు. వీరిలో ఎం.కే. స్టాలిన్ తమిళనాడు, మమతా బెనర్జీ పశ్చిమ బెంగాల్, అఖిలేశ్ యాదవ్, ఉత్తర్ ప్రదేశ్ శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే (మహారాష్ట్ర), లాలు ప్రసాద్ యాదవ్ బిహార్ ,హేమంత్ సోరెన్ జార్ఖండ్, అరవింద్ కేజీవ్రాల్ ఢిల్లీ వీరితో పాటు ఫరూఖ్ అబ్దుల్లా, నవీన్ పట్నాయక్, కమ్యూనిస్ట్ పార్టీల నాయకులకు కూడా ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ప్రకటన జాతీయ రాజకీయాల్లో తెలంగాణ పోషిస్తున్న క్రియాశీలక పాత్రను స్పష్టం చేస్తోంది. ఈ బిల్లు వీగిపోవడం కేంద్ర ప్రభుత్వానికి గట్టి ఎదురుదెబ్బగా విపక్షాలు భావిస్తున్నాయి. దక్షిణాది నుంచి రేవంత్ రెడ్డి జాతీయ స్థాయి మిత్రపక్షల నేతలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రతిపక్షాలన్నీ ఏకమవ్వడం శుభ పరిణామమని సీఎం అభిప్రాయపడ్డారు. ఇదిలావుంటే

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా.. ఢిల్లీలోని అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా సేవలందించారన్నారు. భారతదేశం గర్వించదగ్గ గొప్ప తత్వవేత్త, విద్యావేత్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు.

## విమానాశ్రయ పరిధిలో నాయిస్ జోన్ ఎత్తివేత

హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వంటి విమానాశ్రయాల పరిసరాల్లో భవన నిర్మాణాలపై ఉన్న ఆంక్షలను సవరిస్తూ తెలంగాణ ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలను విడుదల చేసింది. తెలంగాణ బిల్డింగ్ రూల్స్ 2012లో మార్పులు చేస్తూ జీవోఎంఎస్ నంబర్ 168 ద్వారా సవరణలను ప్రకటించింది. తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ విమానాశ్రయాల పరిసర ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు సంబంధించి కీలక ఉత్తర్వులను జారీ చేసింది. ఎయిర్‌పోర్ట్ నాయిస్ జోన్ నిబంధనలలో మార్పులు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రియల్

ఎస్టేట్ రంగానికి, సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగపడనుంది. ÷ుమానాల రాకపోకల వల్ల కలిగే శబ్ద కాలుష్యం దృష్ట్యా, గతంలో నిర్మాణాలపై కఠినమైన నియంత్రణలు ఉండేవి. అయితే, మారుతున్న పట్టణాభివృద్ధి అవసరాలు, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. నాయిస్ జోన్ ప్రభావిత ప్రాంతాల్లో నిర్మాణ అనుమతులపై ప్రభుత్వం ఇప్పుడు మరింత స్పష్టతనిచ్చింది. నాయిస్ జోన్ కిందకు వచ్చే ప్రాంతాల్లో భవనాల ఎత్తు, రకానికి సంబంధించి గతంలో ఉన్న కొన్ని అడ్డంకులను తొలగించారు. విమానాల శబ్దం వల్ల నివాసితులకు ఇబ్బంది కలగకుండా, భవన నిర్మాణంలో ధ్వని నిరోధక ప్రమాణాలను పాటించడాన్ని తప్పనిసరి చేసే అవకాశం ఉంది. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో, రియల్ ఎస్టేట్ వృద్ధికి ఆటంకం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏయే ప్రాంతాల్లో ఎలాంటి భవనాలు నిర్మించవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఉత్తర్వుల వల్ల ఎయిర్‌పోర్ట్ సమీపంలోని ప్రాంతాల్లో భూముల విలువ పెరగడంతో పాటు, నిర్మాణ రంగంలో పారదర్శకత పెరుగుతుంది. నిబంధనల్లో స్పష్టత రావడం వల్ల మున్సిపల్ అధికారుల వద్ద ప్లాన్ అప్రూవల్స్ త్వరగా పొందే అవకాశం ఉంది. గతంలో నాయిస్ జోన్ పరిధిలో ఏ నిర్మాణం చేపట్టాలన్నా అనేక సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యేవి. తాజా సవరణలతో ఆ సమస్యలు తొలగిపోనున్నాయి. శంషాబాద్, పరిసర ప్రాంతాల్లో కొత్త వెంచర్లు, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణానికి ఈ జీవో మార్గం సుగమం చేస్తుంది. విమానాశ్రయ పరిసరాల నియంత్రణ, పౌర భద్రతను సమన్వయం చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. పట్టణీకరణ వేగంగా జరుగుతున్న తరుణంలో, ఇలాంటి సవరణలు నగరం అన్ని వైపులా విస్తరించడానికి దోహదపడతాయి. భవన యజమానులు, డెవలపర్లు ఈ కొత్త జీవో ప్రకారం తమ నిర్మాణ ప్రణాళికలను రూపొందించుకోవాలని అధికారులు సూచించారు.

# తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని శవం

హైదరాబాద్: హైదరాబాద్‌లోని నేరేడ్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యంత విషాదకరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. జేకే కాలనీలోని ఓ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభించడం స్థానికంగా పెను సంచలనం సృష్టించింది. మూడు నెలలుగా తాళం వేసి ఉన్న ఇంట్లో శవం దొరకడం అనేక అనుమానాలకు తావిస్తోంది. జేకే కాలనీలోని ఓ ఇంట్లో గతంలో ఒక వ్యక్తి అద్దెకు ఉండేవారు. అయితే, గత మూడు నెలలుగా ఆ ఇంటికి తాళం వేసి ఉంది. అ÷–దదెదారు కనిపించకపోవడం, కనీసం ఇంటి యజమానికి అ÷–దదె కూడా చెల్లించకపోవడంతో యజమానికి అనుమానం వచ్చింది. ఇంటి యజమాని వచ్చి తాళం విరగ్గొట్టి లోపలికి వెళ్లి చూడగా, ఇల్లు మొత్తం దుర్వాసనతో నిండిపోయింది. లోపలికి వెళ్లి వెతకగా, వంటగదిలోని కిచెన్‌లో కింద గుర్తు తెలియని వ్యక్తి శవం కనిపించింది.

సమాచారం అందుకున్న వెంటనే నేరేడ్‌మెట్ పోలీసులు క్లూస్ టీమ్‌తో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహం పూర్తిగా కుళ్లిపోయి ఉండటంతో, అది పురుషుడిదా లేక మహిళదా అనేది కూడా ప్రాథమికంగా గుర్తించలేనంత దారుణంగా ఉంది. శవం కిచెన్ బండ కింద ఉంచడాన్ని చూస్తే, ఇది ఓ పక్కా ప్లాన్ ప్రకారం జరిగిన హత్య అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఎవరైనా చంపి

అక్కడ దాచిపెట్టారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఆ ఇంట్లో నివసించిన వ్యక్తి ఎవరు..?, అతను ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు? అనే వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కాలనీలో ఉన్న సీసీటీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. గత మూడు నెలల్లో ఆ ఇంటికి ఎవరెవరు వచ్చారనే అంశంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. జనసంచారం ఉండే కాలనీలో, అది కూడా మూడు నెలల పాటు ఇంట్లో శవం ఉండటం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది.

# డిజిటల్ అరెస్ట్ మోసగాడి ఆటకట్టు

## కంబోడియా నుంచి ఆపరేట్ చేస్తున్న నిందితుడు అరెస్ట్ 12 లక్షలు రికవరీ






**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**

డిజిటల్ అరెస్ట్ పేరుతో సామాన్యులను,ముఖ్యంగా వృద్ధులను భయభ్రాంతులకు గురిచేసి లక్షలాది రూపాయలు కాజేస్తున్న అంతర్జాతీయ సైబర్ ముఠా గుట్టును సైబరాబాద్ పోలీసులు రట్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ సైబర్ క్రైమ్ డీసీపీ సాయి మనోహర్ మీడియా సమావేశంలో వెల్లడించారు.. బాలానగర్‌కు చెందిన సదానందం అనే వృద్ధుడికి నిందితుడు గజర్ల అవినాష్ ఫిబ్రవరిలో ఫోన్ చేశాడు. బాధితుడి మొబైల్ నంబర్‌పై 17 కేసులు ఉన్నాయని, విచారణ నిమిత్తం ఆయన్ని 'డిజిటల్ అరెస్ట్' చేస్తున్నామని భయపెట్టాడు. సీనియర్ సిటిజన్ కావడంతో ఇంట్లోనే ఉంచి వీడియో కాల్ ద్వారా విచారణ జరుపుతామని నమ్మబలికారు. ఇలా దాదాపు 15 రోజుల పాటు నిరంతరం పర్యవేక్షణలో ఉంచుతూ, బాధితుడి నుంచి రూ. 42 లక్షలను నాలుగు వేర్వేరు అకౌంట్లలోకి బదిలీ చేయించుకున్నారు. నిందితుడు అవినాష్ తొలుత డేటా ఎంట్రీ ఉద్యోగం కోసం కంబోడియా వెళ్లాడు. అక్కడ భారతీయులను లక్ష్యంగా చేసుకుని మోసాలు చేసే ముఠాలో చేరి మెళకువలు నేర్చుకున్నాడు. ఆపై స్వయంగా తనే కంబోడియా నుంచి ఏపీ, తెలంగాణలోని మ్యూల్ అకౌంట్లను వాడుకుంటూ నేరాలకు పాల్పడటం మొదలుపెట్టాడు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా గతంలోనే నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు,వారిచ్చిన సమాచారంతో మార్చిలో ఇండియాకు వచ్చిన అవినాష్‌ను చాకచక్యంగా పట్టుకున్నారు. డిజిటల్ అరెస్ట్ కేసుల్లో నిందితుడిని పట్టుకోవడమే కాకుండా, అతను కమీషన్ కింద తీసుకున్న 12 లక్షల రూపాయలను సీజ్ చేయడం ఇదే మొదటిసారి అని డీసీపీ తెలిపారు. అవినాష్‌పై మరికొన్ని కేసులు కూడా నమోదైనట్లు పోలీసులు గుర్తించారు.చట్టంలో డిజిటల్ అరెస్ట్' అనే పదమే లేదు. ఏ ప్రభుత్వ సంస్థ లేదా పోలీస్ విభాగం వీడియో కాల్‌లో విచారణ జరిపి డబ్బులు అడగదు. ఇలాంటి కాల్స్ వస్తే భయపడకుండా వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేయండి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయండి.

## జూన్ 2 వరకు పిఆర్‌సీ అమలు చేయాలి

**అందోలు, ఏప్రిల్ 17, మన సాక్షి:**



ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2 వరకు పీఆర్‌సీని అమలు చేయాలని సంగారెడ్డి జిల్లా పీఆర్‌టీయు జిల్లా అధ్యక్షుడు ఆకుల మాణయ్య డిమాండ్ చేశారు. టి జి ఈ జేఏసీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శుక్రవారం ఉద్యోగ ఉపాధ్యాయులు లంచ్ అవర్స్ లో 40 మంది వరకు ఉద్యోగులు బ్యాడ్జీలు ధరించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పెండింగ్ బిల్లులను 2 విడతల్లో చెల్లించాలన్నారు. మే 1 నుండి హెల్త్ కార్డు ఇవ్వాలని, సిపిఎస్ విధానం రద్దు చేసి, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు తక్షణమే పాత పెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. అనంతరం తహసిల్దార్ మధుకర్ రెడ్డి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో అందోల్ మండలం అర్బన్, రూరల్ అధ్యక్షులు ఎస్. నరోత్తం కుమార్, రాజమల్లు, మండల విద్యాధికారి బండి కృష్ణ, అర్బన్ ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్, రూరల్ కార్యదర్శి మయాచారి,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరేష్ కుమార్, రాష్ట్ర భాధ్యులు అనిల్ కుమార్ , మంజ్యా నాయక్, మహేష్ కుమార్ చారి, చంద్ర శేఖర్, జనార్దన్ రెడ్డి, సుభాష్, శకుంతల, రజిత, జిల్లా బాధ్యులు , మండల బాధ్యులు , ప్రాథమిక సభ్యులు, ఉద్యోగస్తులు మహేందర్ రెడ్డి, పాండు, అజీమ్ ఉన్నిసా, నికిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్ కు సన్మానం

**మందమర్రి ఏప్రిల్ 17,మన సాక్షి:**



క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గోడిసెల సంధ్యారాణి బిఆర్ఎస్ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ రాజా రమేష్ దంపతులను మండలం లోని వెంకటాపూర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం గద్దరాగడి లోని చైర్ పర్సన్ నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించి మాట్లాడారు. క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలలో పట్టణ ప్రజలు బిఆర్ఎస్ సిపిఐ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఇచ్చినప్పటికి మంత్రి వివేక్ కుట్రపూరితంగా వ్యవహరించి ఎన్నికలను జరుగకుండా అడ్డుకొని గొడవలు సృష్టించి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో పాటు బిఆర్ఎస్, సిపిఐ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేసి ఆదిలాబాద్ జైలులో పెట్టారని వారు మండిపడ్డారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పై రాష్ట్ర ఎన్నికల కమిషన్, హై కోర్ట్ ను బిఆర్ఎస్ పార్టీ ఆశ్రయించడం తో తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించగా బిఆర్ఎస్ సిపిఐ కూటమి కి అధికారం దక్కిందన్నారు. క్యాతనపల్లి స్ఫూర్తితో త్వరలో జరుగనున్న ఎంపిటిసి, జడ్పీటీసీ ఎన్నికల్లో బిఆర్ఎస్ మెజారిటీ స్థానాలు సాధించి జిల్లాలో గులాబీ జెండా ఎగురవేస్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వేల్పుల మహేశ్వరి –సాగర్, కుమ్మరి రవళి, కాసిపేట అశోక్, బిఆర్ఎస్ నాయకులు జునేని నారాయణరావు, సిద్ధం వెంకటస్వామి, సుద్దుల నరేందర్, కుమ్మరి వినోద్ లు పాల్గొన్నారు.

## జోన్-4 విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలి

**మదనపల్లి, ఏప్రిల్ 17,మన సాక్షి:**



ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలయంలో ఈనెల 20న జరిగే జోన్-4 విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆర్సీ ఈశ్వర్ రెడ్డి కోరారు. శుక్రవారం కురబలకోటలో జరిగిన సమావేశంలో జోన్-4 పోస్టర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ప్రచార రాష్ట్ర విభాగం అధ్యక్షుడు కాకుమాను రాజశేఖర్ ఆధ్వర్యంలో రాష్టంలోని అన్ని జోన్లలో ప్రచార కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నావన్నాది. ఒంగోలులో జరిగే జోన్-4 సమావేశాలు రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిదున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఒంగోలు తర్వాత కడప,రాజమండ్రి, విశాఖ పట్నంలో ప్రచార కమిటీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుండే సమాయత్తం చేస్తున్నామన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా వైఎస్ జగన్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు.పేద, మధ్యతరగతి వారికి భరోసా కల్పించారన్నారు. వనాయకులు విశ్వనాథ్, రవీంద్రరెడ్డి,శంకర్ రెడ్డి, సాంబశివ, ఆయూబ్ , రెడ్డి హరి, గోళ్లపల్లి శ్రీనివాసరెడ్డి, జీవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే డ్రై డే కార్యక్రమం




**కూకట్ పల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**

వెంకటేశ్వర నగర్ డివిజన్ ఆల్విన్ కాలనీ సర్కిల్ హనుమాన్ నగర్ లో డిప్యూటీ కమిషనర్ చాముండేశ్వరి ఆదేశాల మేరకు ఎంటమాలజీ టీం దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా హనుమాన్ నగర్ కాలనీ వాసులులతో కలసి ఫ్రైడే డ్రై డే కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమం అనంతరం హనుమాన్ నగర్ అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ ఫ్రైడే డ్రై డే అనగా ప్రతి శుక్రవారం మన ఇంటి పరిసరాలలో ఉన్న నీటి నిల్వలను పూర్తిగా తొలగించి,టెర్రస్ పైన ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులపై మూతలు ఉండేలాగా నీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమలను లార్వా దశలోనే నివారించి దోమల ద్వారా వ్యాప్తి చెందే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను అరికట్టి మన ఆరోగ్యాలను పాడుకునే విధంగా సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాలని అధ్యక్షులు మల్లేష్ యాదవ్, టి.నర్సింలు, బాలు యాదవ్, వీరేష్,శివ కుమార్,ఎర్రన్న,సోపాన్ రావు,రాములు,ఎంటమాలజీ సిబ్బంది,ఆశ వర్కర్లు,జిహెచ్ఎంసి సిబ్బంది,మహిళలు, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## బాటసారులకు మజ్జిగ పంపిణీ

**ఆమనగల్లు,ఏప్రిల్ 17,మన సాక్షి:**



ఎండలు మండుతున్నాయన్న జనాలు అనేక పనులపై బయటకు వెళుతుంటున్న బాటసారుల దాహం దప్పిక తీర్చేందుకు ఆమనగల్లు పట్టణ కేంద్రంలో అప్నా ఆమనగల్లు టీం యువత ఆధ్వర్యంలో మజ్జిగను పంపిణి చేశారు.వేసవి తీవ్రత దృష్ట్యా రహదారి వెంట ప్రయాణించే ప్రజల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ పంపిణీ చేశామన్నారు. ఎండాకాలంలో జనాల దాహాన్ని తీర్చేందుకు మజ్జిగను పంపిణీ చేశామని ఆమనగల్లు టీం సభ్యులు తెలిపారు.మంచినీరు కంటే మజ్జిగను అందిచడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలు ఇతర లవణాలు అందుతాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మూసా,శ్రీకాంత్, సాయి,చంటి,దినేష్,నితిన్, అహ్మద్, లు ఉన్నారు.

## రాష్ట్ర ఏస్సీ కమిషన్ మెంబర్ శ్రీపతి బాబుకు స్వాగతం


**రామసముద్రం ఏప్రిల్ 17,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా మదనపల్లి పల్లె నియోజకవర్గం పరిధిలోని వేంపల్లి నందు ఒక కేసు విచారణ విషయంగా విచ్చేసిన స్టేట్ ఎస్సి కమిషన్ మెంబెర్ డాక్టర్ శ్రీపతి బాబుని కమిటీ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికిన రామసముద్రం మండలం అరికల గ్రామ పంచాయతీ అరికెల గ్రామ వీరనాల పవన్ కుమార్, అడ్వకెట్ మిత్ర బృందం పలు విషయాలు చర్చించుకున్నారు.ఈ సమావేశంలో శ్రీనివాసులు,జైభీమ్ గంగాధర్, చంద్రశేఖర్,జయ శంకర్,గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ కూటమికి మహిళలే బుద్ధి చెబుతారు..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 17, మన సాక్షి :**



కేంద్ర ప్రభుత్వం దశాబ్దాల కాలంగా మహిళలు ఎదురుచూస్తున్న మహిళా బిల్లును పార్లమెంట్ లో ప్రవేశ పెడితే ఆబిల్లు ను క్రూరంగా కాంగ్రెస్ కూటమి వ్యతిరేకించి మహిళల వ్యతిరేకిగా నిలిచాయని బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మహిళా సాధికారత కోసం ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తుంటే కాంగ్రెస్ కూటమి వ్యతిరేకిస్తూ దశాబ్దాలుగా తన నిచ్చ బుద్ధిని నేడు మళ్ళీ చాటుకున్నారు.చట్ట సభల్లో మహిళలు ఉండడం కాంగ్రెస్ కు అసలు ఇష్టం లేదన్నారు.అందుకే మహిళా బిల్లును కాంగ్రెస్ కూటమి పార్టీలు అడ్డుకున్నాయని అన్నారు. బిల్లును అడ్డుకున్న కాంగ్రెవ్,దాని కూటమి పార్టీలకు మహిళలే బుద్ధి చెప్పాలని కోరారు.

## గోల్డెన్ అవర్‌లో మీ సహాయం..ఒక ప్రాణానికి అండ..!

**గొదవరిఖని టౌన్, ఏప్రిల్ 17, మన సాక్షి:**




రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా, ప్రజల ప్రాణరక్షణలో అత్యంత కీలకమైన "గోల్డెన్ అవర్" ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని, గోదావరిఖని వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో గోల్డెన్ అవర్ స్పందన, ప్రమాదాలు మరియు అత్యవసర పరిస్థితుల్లో మొదటి గంటలో తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఫస్ట్ ఎయిడ్, గాయపడిన వారికి తక్షణ సహాయం, సురక్షిత రవాణా విధానాలపై వివరించారు.సీఐ మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే "గోల్డెన్ అవర్"లో సరైన చర్యలు తీసుకుంటే అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మాత్రమే కాకుండా, అత్యవసర పరిస్థితుల్లో సహాయం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాద స్థలంలో వేగవంతంగా స్పందించడం, గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించడం, అంబులెన్స్ సేవలను సమన్వయం చేయడం వంటి అంశాలపై సిబ్బందికి సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది, అంబులెన్స్ డ్రైవర్లు మరియు వీ లవ్ ఫౌండేషన్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## నల్లగండ్లలో రాగం హరి శంకర్ యాదవ్ డోర్ టు డోర్ పర్యటన

**?శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**



నల్లగండ్ల డివిజన్ గౌలిదొడ్డి కేశవ్ నగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు రాగం హరి శంకర్ యాదవ్ ఇంటింటి పర్యటన చేపట్టారు. గతంలో తమ దృష్టికి వచ్చిన వీధి దీపాల సమస్యను పరిష్కరించిన నేపథ్యంలో, ప్రస్తుతం వాటి పనితీరును ఆయన స్వయంగా పరిశీలించారు. సందర్భంగా స్థానికులు పింఛన్లు, రేషన్ కార్డులు, డ్రైనేజీ సమస్యలను ఆయనకు వివరించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలనపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, కేసీఆర్ హయాంలోనే పథకాలు మెరుగ్గా అందేవని వారు పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని హరి శంకర్ యాదవ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శాయం,భీమరాజు, రవి కుమార్, సాయిరాం, రమేష్, రమేష్,మారుతి,గోపాల్, సాంబ, నర్సింహా,శ్రీను, నర్సింహా,తిరుపతి,తిమ్మయ్య,పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరణించి..వెలుగునిచ్చిన పున్నమ్మ..!




**దామరచర్ల, ఏప్రిల్ 17, మన సాక్షి:**

దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి పున్నమ్మ అనారోగ్య కారణంగా మరణించడంతో విషాదకరమైన సందర్భంలోను విశాలమైన హృదయాన్ని చాటుకున్నారు కుటుంబసభ్యులు.తమ అమ్మ కంటి చూపు సజీవంగా ఉండాలని.. చూపు లేక ఎంతోమంది ఇబ్బందిపడుతున్న వారిలో ఒక్కరికైనా వెలుగుని ఇవ్వాలనే ఉద్దేశంతో ఉన్నతంగా ఆలోచించి తమ అమ్మ నేత్రాలు మట్టిలో కలవకుండా వెలుగును ప్రసాదించాలనే ఆలోచనను అందరూ హర్షిస్తున్నారు.

## రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత




**బషీరాబాద్,ఏప్రిల్ 17,మన సాక్షి:**

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బషీరాబాద్ మండలంలోని మైల్వార్ వాగు నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న శ్యామప్ప , గోవింద్ రెండు ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ శ్రీశైలం యాదవ్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు

## ముందస్తు జాగ్రత్తలతోనే కాలేయ రక్షణ

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**



కాలేయ వ్యాధులపై అవగాహన, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే కాలేయ సమస్యల బారిన పడకుండా ఉండవచ్చని స్టార్ హాస్పిటల్స్ కాలేయ నిపుణులు డాక్టర్ మెట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు. అంతర్జాతీయ లివర్ డే సందర్భంగా గచ్చిబౌలి స్టార్ హాస్పిటల్స్‌లో ద ఎండేంజర్డ్ ఆర్గన్ (అంతరించిపోతున్న అవయవం) అనే పుస్తకాన్ని డాక్టర్ మెట్టు శ్రీనివాస్, డాక్టర్ రాము, గొల్లమూడి శ్రీనివాస్‌లు కలిసి ఆవిష్కరించారు.

?ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో 40.9 శాతం మంది కాలేయ వ్యాధులతో బాధపడుతున్నారని, ముఖ్యంగా ఐటీ నిపుణులలో ఒత్తిడి, జీవనశైలి మార్పుల వల్ల ఇది 84 శాతం వరకు పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం 40 సెకన్లలో కాలేయ స్కోర్‌ను తెలుసుకునే వినూత్న ప్రచారాన్ని ప్రారంభించామన్నారు. శారీరక శ్రమ,సరైన ఆహారం, హెపటైటిస్-బి టీకా ద్వారా కాలేయాన్ని రక్షించుకోవచ్చని, మధుమేహం ఉన్నవారు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నవల్గా సర్పంచ్..!

**బషీరాబాద్,ఏప్రిల్ 17,మన సాక్షి:**



బషీరాబాద్ మండలం నవల్గా గ్రామ సర్పంచ్ వెంకటమ్మ వార్డ్ మెంబర్స్ తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం అందరూ కలిసి రావడం సంతోషకరమైన విషయం అందరూ ఐక్యమతంగా పార్టీలకు అతీతంగా ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేగా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహులు గౌడ్, ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి, సీనియర్ నాయకులు అజయ్ ప్రసాద్, శంకరప్ప వెంకట్రాంరెడ్డి చందర్ యువ నాయకులు అనిల్ సతీష్ లాలప్ప వెంకటప్ప శాంతి పలువురు సర్పంచులు, నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో మాజీ డిజిపి ప్రత్యేక పూజలు

**శివంపేట,ఏప్రిల్ 17,మన సాక్షి:**



మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేట లో ఎంతో ప్రతిష్టాత్మకంగా కొలువైన శ్రీ భగలా ముఖి శక్తిపీఠం తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జితేందర్ రేణుక గోయి దంపతులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు శివంపేట మండల మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అమ్మవారికి పూలు పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారికి పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హోమాలు అర్చనలు నిర్వహించారు.అమ్మవారి ఆలయంలో అమ్మవారికి పూజలు చేసి వచ్చిన చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో వచ్చిన భక్తులకు తన సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహించారు. ప్రతి అమావాస్య నాడు నిర్వహించే. బగలాముఖి శక్తిపీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రధానా పూజారి ఎస్ వెంకటేశ్వర్ల శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ముందుగా తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జితేంద్ర దంపతులకు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు. సర్పంచ్ ఆర్ వెంకటేశం. పంచాయతీ సభ్యులు మరి తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్. సీఐ రంగాకృష్ణ. ఎస్సై మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. గంటన్నర సేపు దేవాలయంలో మాజీ డిజిపి జితేంద్ర దంపతులు గడిపారు. ఆయా గ్రామాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారి దర్శించుకుని తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు.
అమ్మవారి ఆశీస్సులు పొందారు.

## మరుగుదొడ్ల నిర్మాణాలు పరిశీలన

**శివంపేట,ఏప్రిల్ 17,మన సాక్షి:**



శివంపేట మండలంలోని సికల్లాపూర్ గ్రామంలో సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలు చేపడుతున్న సందర్భంగా శివంపేట ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ సర్పంచ్ దొంతి రెడ్డి అరుణ రెడ్డి. ఉప సర్పంచ్ ఎస్ ప్రభాకర్ రెడ్డి. టి ఏ సురేందర్ లో నిర్మాణ పనులను పరిశీలించారు కమ్యూనిటీ శానిటరీ మరుగుదొడ్ల నిర్మాణాలను వివరాలను సర్పంచ్ని అడిగి తెలుసుకున్నారు నాణ్యతగా నిర్మాణాలు చేపట్టాలని ఎంపీడీవో వెంకట లక్ష్మణ సూచించారు. నిర్మాణాలు పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు స్వచ్ భారత్ ద్వారా నిర్మాణం చేపట్టడం జరిగిందని చెప్పారు.ఆమె వెంట పంచాయతీ సభ్యులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత.. నిర్లక్ష్యం వద్దు..!

### రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి

### కరీంనగర్‌లో ఘనంగా "అరైవ్ - అలైవ వారోత్సవాలు

**కరీంనగర్ ఏప్రిల్ 17, మన సాక్షి :**




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ పోలీసు శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ – అలైవ్" రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి శుక్రవారం కరీంనగర్ విచ్చేశారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలోని అస్త్ర కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత కమిటీల ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ సదస్సులో పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇటీవల సంగారెడ్డిలో రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించగా, ఆ కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకున్న ఘటన తనను ఎంతో కలిచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకరి నిర్లక్ష్యం నిండు సంసారాన్ని ఎలా రోడ్డున పడేస్తుందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ అని అన్నారు. ?డిఫెన్సివ్ డ్రైవింగ్: వాహనదారులు కేవలం డ్రైవింగ్‌పైనే కాకుండా, చుట్టుపక్కల పరిస్థితులను గమనిస్తూ వాహనం నడపాలని అలాగే నిరంతరం "3 సెకండ్స్ బ్రేక్ రూల్" పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదాల్లో తమ వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులు పంచుకున్న అనుభవాలు సభికులను కంటతడి పెట్టించాయి. వారి మాటలు వాహనదారులకు ఒక 'చెంపపెట్టు' లా ఉండాలని, రోడ్డుపై వెళ్లేటప్పుడు బాధ్యతగా ఉండాలని డీజీపీ స్పష్టం చేశారు. ?కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా గ్రామ వార్డు స్థాయిల్లో రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు రక్షణగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ?ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, సీఐలు, ఎస్సైలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటించాలి

**కొల్చారం, ఏప్రిల్ 17,మన సాక్షి:**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా కొల్చారం మండలం రంగంపేట సొసైటీ ఆవరణలో కొల్చారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అర్రైవ్, అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై అహ్మద్ మొయినుద్దీన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలను పాటించాలని ప్రజలకు సూచించారు.వాహన దారులు తప్పనిసరి హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఎక్కడైనా రోడ్డు ప్రమాదం సంభవించినట్లయితే వెంటనే పోలీస్, 108 వారికి సమాచారం అందించాలని కోరారు. యాక్సిడెంట్లు జరిగిన వెంటనే హాస్పిటల్ కు క్షతగాత్రులను తరలించినట్లయితే వారి ప్రాణాలను కాపాడిన వారిని అవుతామని సూచించారు. యాక్సిడెంట్ జరిగిన వారిని ఆటోలో కానీ, అంబులెన్స్ లో కానీ హాస్పిటల్ కు తీసుకువెళ్లి రక్షించినట్లయితే రక్షించిన వారికీ కేంద్ర ప్రభుత్వం ద్వారా 25 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగె స్వర్ణలత విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది మహేష్, అశోక్, మల్లేశం, రాజు, రంగంపేట వైద్యాధికారి ప్రవీణ్, సీఈఓ నవీన్, సొసైటీ సిబ్బంది శ్రీనివాస్,సిద్ధు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వెంకటప్పని కలిసిన రామకృష్ణ

**రామసముద్రం,ఏప్రిల్ 17, మన సాక్షి:**



రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె గ్రామపంచాయతీ పెద్దకురప్పల్లె గ్రామానికి చెందిన ఎస్టీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ ఏపీ రాష్ట్ర కమీషన్ సభ్యులు పి. వెంకటప్ప శుక్రవారం మదనపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనను పుష్ప గుచ్ఛం ఇచ్చి శాలువ కప్పి మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలు చర్చించుకున్నారు. ఈ సమావేశంలో ఎస్టీ కమిటీ అధ్యక్షులు, జిల్లా మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లబ్యాడ్జీలు ధరించి ఆర్డీవో ఆఫీస్ ముందు నిరసన ప్రదర్శన

**ఆర్మూర్,ఏప్రిల్ 17,మన సాక్షి:**




ఆర్మూర్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యోగులు జేఏసి పిలుపుమేరకు సంఘ భవనం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు పెన్షనర్స్ నల్లబ్యాడ్జిలు ధరించి తమ సమస్యలపై నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శనను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ మోహన్ రావు,ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల కు ఏలాంటి సౌకర్యాలు, సదుపాయాలు కల్పించడం లేదని అందుకు నల్లబడ్జీలతో నిరసన తెలుపుతున్నామన్నారు.మా అపరిష్కృత సమస్యలు2 వ పీఆర్సీని 51 శాతం ఫిట్మెంట్ తో పెన్షనర్స్ అందరికీ వర్తించేటట్లు అమలు చేయాలని,పెన్షనర్స్ పెండింగ్ బిల్లులు ఒకేసారి చెల్లించాలని,పెన్షనర్స్ కు ఈహెచ్ఎస్ కార్డులు ఇస్తూ,హెల్త్ స్కీమును వర్తింపజేస్తూ వెంటనే అమలు చేయాలని,సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను వెంటనే పునరుద్ధరించాలని, ప్రభుత్వం ముందున్న 63 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆర్మూర్ సబ్ కలెక్టర్ కు వినతిపత్రాము అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ కోశాధికారి నవజీవన్, గౌరవ అధ్యక్షులు రాంరెడ్డి, జిల్లా కార్యదర్శి కరుణాసాగర్ రెడ్డి, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుష్పకర్ రావు,ఆర్మూర్ యూనిట్ కార్యవర్గ సభ్యులు అసోసియేట్ అధ్యక్షులు గంగారెడ్డి, ఉపాధ్యక్షులు కోటేశ్వర్, సుధాకర్, సహాయ కార్యదర్శి గంగాధర్,ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరి నారాయణ,పబ్లిసిటీ సెక్రెటరీ జిందం నరహరి,జిల్లా కౌన్సిలర్లు ఎం.సి.ఓబన్న,భూమయ్య,దశరథ్,ఆడిటర్స్ ముత్తెన్న, సుదర్శన్, గేమ్స్ సెక్రెటరీ కరాటే భోజన్న పెన్షనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ కార్మికులకు లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమం




**కూకట్ పల్లి, ఏప్రిల్17, మన సాక్షి:**

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ కూకట్‌పల్లి బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ పరిధిలో గురువారం సేవా భావంతో కూడిన ఒక మంచి కార్యక్రమం నిర్వహించబడింది. కూకట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెత్త బండిని నిర్వహించే కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ప్రతిరోజూ మన పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు కష్టపడుతున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలను గౌరవిస్తూ ఈ కార్యక్రమం చేపట్టడం విశేషం.వారికి అవసరమైన సమయంలో సహాయం అందించడం ద్వారా లయన్స్ క్లబ్ సభ్యులు తమ సామాజిక బాధ్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో అన్నెం కోటిరెడ్డి (పర్యావరణ చైర్మన్ 320–డి)కూకట్‌పల్లి లయన్స్ క్లబ్ సెక్రటరీ ఐస్ క్రీమ్ వెంకట రెడ్డి, కోశాధికారి శ్రీనివాస రెడ్డి పాల్గొని కార్మికులకు దుప్పట్లు అందజేశారు. సేవే పరమో ధర్మః సమాజానికి అండగా నిలిచిన లయన్స్ క్లబ్ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## 317 జీవో సమస్య పరిష్కారం

### పిఆర్సి వెంటనే అమలు చేయాలి



**బషీరాబాద్ ఏప్రిల్ 17,మన సాక్షి:**

టీజీఈ జేఏసీ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు, రాష్ట్ర ప్రభుత్వం అలంబిస్తున్న నిర్లక్ష్యపు ధోరణిని నిరసిస్తూ,317 సమస్య పరిష్కారం, పి ఆర్ సి వెంటనే అమలు చేయాలని , పెండింగ్ డి ఎ లు మంజూరు చేయాలని సిపిఎస్ రద్దు ఓపిఎస్ అమలు ,హెల్త్ కార్డ్స్,సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరష్కారం కోరుతూ , అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల సాధనకై నడుము బిగుస్తూ బషీరాబాద్ మండల ఉద్యోగ– ఉపాధ్యాయులు అన్ని యూనియన్ల అధ్యక్ష కార్యదర్శులతో కలిసి మండలం తహశీల్దార్ షాహిదా బేగంకు.డి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప తహసిల్దార్ రుక్సనా బేగం, ఆర్ ఐ సుధా, ఉపాధ్యాయులు నాగరాజ్, రవికుమార్, వివిధ పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ వుడ్ పాఠశాలలో ఫిన్లాండ్ విద్యా విధానం



**మందమర్రి,ఏప్రిల్ 17,మన సాక్షి:**

ప్రపంచీకరణ నేపథ్యంలో మారుతున్న విద్యావ్యవస్థ కనుగుణంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఫిన్లాండ్ విద్యా విధానాన్ని రానున్న విద్యా సం,,లో గ్రీన్ వుడ్ పాఠశాలలో అమలు చేస్తున్నామని గ్రీన్ వుడ్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి భరద్వాజ నాయుడు స్పష్టం చేశారు. మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలోని పాఠశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఫిన్లాండ్ బృందం సభ్యులతో తల్లిదండ్రులకు ఓరియెంటేషన్ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి భరద్వాజ నాయుడు మాట్లాడారు. ఫిన్నిష్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్, గ్రీన్ వుడ్ పాఠశాల సంయుక్తంగా ఫిన్లాండ్ విద్యావిధానాన్ని 2026–27 సంవత్సరం నుండి ప్రారంభిస్తున్నామన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఎన్నో ఉద్యోగాలు కోల్పోతున్నప్పటికీ, స్కిల్స్ ఉన్న వారికి ఎటువంటి ఇబ్బంది లేదన్నారు. స్కిల్ లాబొరేటరీస్ ను పాఠశాలలో లో ఏర్పాటు చేస్తున్నామ న్నారు. విద్యార్థులకు కృత్యాధార బోధన ద్వారా మంచి విద్యను అందించేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అనంతరం ఫిన్నిష్ గ్లోబల్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ అకాడమిక్ హెడ్ లారా మరియా మాట్లాడుతూ పిల్లలకు తగినంత స్వేచ్ఛనివ్వాలని, ఆ స్వేచ్ఛ దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రాజేశ్వరి,అకాడమిక్ అడ్వైజార్ డా,, మాధురి, ఎంజిఎం పవన్, ప్రిన్సిపాల్ చంద్ర మోహన్, హెడ్ మిస్ట్రెస్ క్రిస్టినా, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఎఓ కుద్దూస్ లు పాల్గొన్నారు.

## బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**శివంపేట,ఏప్రిల్ 17,మన సాక్షి:**

శివంపేట మండలంలోని. బిక్య తాండకు చెందిన. సభావత్ రూప్ సింగ్ కుమారుడైన సర్దార్ నాయక్ ఆకస్మాత్తుగా అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ జడ్పిటిసి మహేష్ గుప్తా ఆ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేసి తన సొంత డబ్బులు పదివేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు తాను పేదల కోసం నిరంతరంగా పనిచేస్తున్నానని దేవుని ఆశీస్సులు తనపై ఎప్పటికి ఉండాలని మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయ్ నాయక్. ఆ తాండ శాఖ అధ్యక్షులు మోహన్ నాయక్ సురేష్ నాయక్ రాజేందర్ నాయక్. తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం..!

**నారాయణపేటటౌన్, ఏప్రిల్ 17, మన సాక్షి :**

నారాయణపేట మండలం చిన్న జట్రం, కొల్లంపల్లి 33/11 కె.వి. ఉప విద్యుత్ కేంద్రాలకు శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నాలుగు గంటల పాటు విద్యుత్తు అంతరాయం ఉంటుందని గ్రామీణ ఏఈ.సాయినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కె.వి. లైన్ మరమ్మత్తుల, ట్రీ కటింగ్ ఉన్నరుదున ఈ రెండు ఉప విద్యుత్ కేంద్రాలకు విద్యుత్ సరఫరా ఉండదని కావున ఈ ఉప విద్యుత్ కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని,
రైతులు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరానికి సహకరించాలని ఏఈ కోరారు. చిన్న జట్రం ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో లక్ష్మి పూర్ , బోయిన్ పల్లి, అయ్యా వారిపల్లి , అంత్వర్, నల్లగుట్ట తాండా, సాముల వారి తాండ, కొల్లంపల్లి ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో లింగం పల్లి , కోల్లంపల్లి తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ సాయినాథ్ రెడ్డి తెలిపారు.

## బస్టాండ్‌లో మరుగుదొడ్డి, మూత్రశాలలు నిర్మించాలి

**శివంపేట,ఏప్రిల్ 17,మన సాక్షి:**

మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేట బస్టాండ్ లో మరుగుదొడ్డి మూత్రశాల లేక ప్రయాణికులు స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు గతంలో బస్టాండ్లో మరుగుదొడ్డి మూత్రశాల లేక మహిళలు ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు చెప్పారు నాయకులు నాయకులు స్పందించి నిర్మించడం లేదని గతంలో చెప్పిన పట్టించుకోలేదని వారు అన్నారు. కనీసం శివంపేట మండల అధికారులు స్పందించి వెంటనే మరుగుదొడ్లు మూత్రశాల నియమించాలని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు

# పి.ఆర్.సి నివేదిక తక్షణమే అమలు చేయాలి

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 17 మనసాక్షి :-**



ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని జేఏసి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం నారాయణపేట జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఎమ్మార్వో ఆఫీస్ల వద్ద ,జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో మొదటి దశ పోరాటంలో భాగంగా భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సమా వేశంలో టి జి ఇ జెఏసి చైర్మన్ ఎం. నర్సింహరెడ్డి, సెక్రటరీ జనరల్ మొగులప్ప, అడిషనల్ సెక్రటరీ జనరల్, కోచేర్మన్లు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తెలంగాణ రెండవ పిఆర్సి కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం పిఆర్సి గడువును పొడిగించకుండా వెంటనే నివేదిక తెప్పించు కొని సంఘాలతో చర్చించి 51శాతం ఫిట్మెంట్ తో అమ లు చేయాలని, పెండింగ్ బిల్లు లు ఒకేసారి చెల్లించా లని,ఈ ఎచ్ ఎస్ అమలు చేయాలనీ,సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. 2024 మార్చి నుండి రిటైర్ అయిన 12,000 మంది ఉద్యోగులు, ఉపాధ్యాయు లకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే విడుదల చేయా లని, ఏక మొత్తంగా రూ 10,000 కోట్లు కేటాయించి పెండింగ్ బిల్లులు అన్ని క్లియర్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ టి ఎం జి ఓ జిల్లా అధ్యక్షులు ఏం. నర సింహారెడ్డి సెక్రటరీ జనరల్ టి జి ఓ జిల్లా అధ్యక్షుడు ముగులప్ప, అడిషనల్ సెక్రటరీ జనరల్ పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి, కో చైర్మన్లు యు టి ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శివరాములు, టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డెప్ప, పెన్షనర్ ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి , సంతోష్ కుమార్, ప్రభుత్వ లెక్చరర్ ల సంఘం, నర్సింహా రెడ్డి, రామ్ రెడ్డి,పంచాయతి కార్యదర్శులు సంఘం బాలరాజు,డి టి ఎఫ్ సూర్య చంద్ర,డి పి ఆర్ ఓ రషీద్, అలివేలమ్మ,తహశీల్దార్ లు అమరేందర్ కృష్ణ రాణి , సురేందర్, టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి దామోదర్, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి, టి పి టి ఎఫ్ అధ్యక్షులుదేవేందర్,

శ్రీధర్, రాణి, జయసుధ,ఎం ఎస్ కుమార్, వాణిశ్రీ, శశికళ ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరము జేఏసీ నాయకులు జిల్లా

కలెక్టర్ ప్రతికు జైన్ కు వినతి పత్రం సమర్పించారు. నారాయణపేట జిల్లాలోని అన్ని తాసిల్దార్ కార్యాలయా ల వద్ద,కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్ల నిరసనను రాష్ట్ర ప్రభుత్వము దృష్టికి తీసు కుని వెళ్లి వెంటనే సమస్యలు పరిష్కారం విధంగా సహక రించాలని జేఏసీ నాయకులు కలెక్టర్ ను కోరారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు దాతల విరాళాలు

**వెల్దండ,ఏప్రిల్ 17,మన సాక్షి :**



వెల్దండ మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కొరకు ధాతలు విరాళాలు అందజేశారు. చల్లపల్లి అంబేద్కర్ యువజన ఉపాధ్యక్షులు పడాల పర్వతాలు రూ. 5 వేల రూపాయలు,కొమ్ము సుధాకర్ తన సోదరుడు కీ. శే. కొమ్ము అశోక్ జ్ఞాపకార్థంగా రూ. 4 వేల రూపాయలు, ఎర్ర లక్ష్మయ్య, పోలె సైదులు రూ. 3 వేల రూపాయలు, కొమ్ము పరంకుశ రూ.2 వేలు, కొమ్ము అంజయ్య రూ. 2 వేలు, కొమ్ము చిత్తరంజన్ దాస్ రూ. 2 వేలు, పకాడి. శ్రీను రూ. 2 వేలు, పోలె శేఖర్ రూ.2 వేలు,కొమ్ము సాయికుమార్ రూ. 2 వేల రూపాయలు విరాళం శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పడాల రామస్వామి, కొమ్ము పర్వతాలు, కొమ్ము రవి, పకాడి శశికుమార్,పకాడి. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## గోల్డెన్ వర్‌లో ఆసుపత్రికి చేర్చితే ప్రాణాలు కాపాడవచ్చు..!

**నారాయణపేట టౌన్, ఏప్రిల్ 17, మన సాక్షి :**




ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులను ఆస్పత్రికి చేరిస్తే ప్రాణాలు కాపాడవచ్చని నారాయణపేట రూరల్ ఎస్సై సతీష్ రెడ్డి సూచించారు. అరయవ్ అలైన్ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మెడికల్ కాలేజ్ సమీపం, ఆపక్ పల్లి చౌరస్తా వద్ద అంబులెన్స్ డ్రైవర్లు, వాహనదారులు, ప్రజలకు రూరల్ ఎస్ఐ సతీష్ రెడ్డి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారిని "గోల్డెన్ అవర్" లోపు ఆసుపత్రికి తరలించడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడినవారిగా నిలవవచ్చని తెలిపారు. ప్రమాదానికి గురైన వ్యక్తులను వెంటనే ఆసుపత్రికి చేర్చడం అత్యంత ముఖ్యమని, ఈ సమయంలో సమయానికి సహాయం అందితే ప్రాణాపాయం తప్పించవచ్చని చెప్పారు. అలాగే రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి చేర్చిన వ్యక్తులపై ఎలాంటి కేసులు లేదా విచారణలు ఉండవని స్పష్టం చేశారు.పోలీసులకు లేదా అంబులెన్స్ సిబ్బందికి సమా చారం అందించిన వారి పై ఎలాంటి కేసులు ఉండవని తెలిపారు.ఆపదలో సహా యం చేసిన మంచి మనసున్న వ్యక్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ కేంద్ర ప్రభుత్వం రహా వీర్ పథకం ద్వారా రూ. 25,000 నగదు బహుమతి, ప్రశంస పత్రం అందజేస్తుందని వెల్లడించారు. ప్రజలు బాధ్యతగా స్పందిం చి ప్రమాదాల సమయంలో వెంటనే సహాయం చేయాలని, ప్రాణాలను కాపాడే సేవలో భాగస్వాములు కావాలని కోరారు. అనంత రం అందరితో రోడ్డు భద్రతా పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, వాహనదారులు, అంబులెన్స్ డ్రైవర్లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదిలాల్ ను సత్కరించిన గుర్రం కేశవులు

**ఆమనగల్లు,ఏప్రిల్ 17,మన సాక్షి:**



ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా రెండవ సారిగా ఎన్నికైన అండేకార్ యాదిలాల్ ను ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు ఘనంగా సత్కరించారు.శుక్రవారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు అండేకార్ యాదిలాల్ ను గుర్రం కేశవులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ సీనియర్ న్యాయవాది లక్ష్మణ శర్మ, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు రమేష్,న్యాయ వాదులు గణేష్,శిరీష్,శ్రీను,లు పాల్గొన్నారు.

## తెలంగాణ జన జాగృతి పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేద్దాం..!



**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 17, మన సాక్షి :**

ఈనెల 25న హైదరాబాద్ లో జరిగే తెలంగాణ జన జాగృతి పార్టీ ఆవిర్భావ సభ వాల్ పోస్టర్ ను శుక్రవారం శాసన్ పల్లి రోడ్డు లో గల జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు మాధవి, పార్టీ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ళ శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాటం చేయడానికి కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో ఈ పార్టీ ప్రారంభమవుతుంది అని పేర్కొన్నారు. ఇది సబ్బండ వర్గాల పార్టీ అని, ఇది తెలంగాణ ప్రజల కోసం ఏర్పడుతున్న పార్టీ కావున ఈనెల 25న పార్టీ ఆవిర్భావ సభకు నారాయణపేట జిల్లా నుండి వేలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి కవితక కు మన మద్దతు తెలుపుదాము అని కోరారు. పార్లమెంట్ లో తేజస్వి సూర్య మాటలను కవిత ఖండించింది అని కానీ తెలంగాణ లో ఉన్న నాయకులు బహిరంగంగా ఆయన మాటలు ఖండించలేకపోతున్నారని ఆమె విమర్శించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గవినోళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జాగృతి పార్టీ ఆవిర్భావ సమావేశం కు జిల్లా నుండి పెద్దఎత్తున కార్యకర్తలను తరలిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోనారాయణ పేట్ పట్టన జాగృతి అధ్యక్షుడు చంద్రు ముదిరాజ, మద్దూర్ మండలం అధ్యక్షుడు శ్రీనివాస్, కొత్తపల్లి అధ్యక్షుడు శివశంకర్ వివిధ మండలాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశ్వ భారతి విద్యాసంస్థలకు శిక్షా అవార్డు

**గోదావరిఖని,ఏప్రిల్ 17,మన సాక్షి:**




స్థానిక ఎన్టిపిసి విశ్వభారతి విద్యాసంస్థలకు లీడ్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ శిక్షా అవార్డు ను అందచేశారు. లీడ్ ఇంటర్నేషనల్ వారు నిర్వహించినటువంటి శిక్ష ప్రోగ్రాంలో సౌత్ ఇండియా విభాగంలో విశ్వభారతి విద్యా సంస్థ జోనల్ అవార్డు అందుకున్నారు.లీడు అంతర్జాతీయ సంస్థ సౌత్ ఇండియా లెవెల్ లో విద్యార్థుల ఎడ్యుకేషన్, టీచర్ల బోధనా పద్ధతుల మీద నిర్వహించిన సర్వేలో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన విశ్వభారతి విద్యార్థులు, ఉపాధ్యాయులు కనబర్చిన ప్రతి భను గుర్తించి లీడ్ ఆర్గనైజేషన్ సౌత్ ఇండియా విభాగంలో జోనల్ శిక్ష అవార్డును ప్రకటించారు. హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో విశ్వభారతి విద్యా సంస్థల చైర్మన్ బంధారపు యాదగిరి గౌడ్, డైరెక్టర్ ప్రణయ్ కుమార్, లీడ్ కోఆర్డినేటర్ బి. సునీతలకు లీడ్ ఇంటర్నేషనల్ గ్రూప్ సీఈఓ సుమిత్ మిన్హా, శ్రీకాంత్ వర్మలు అవార్డు అందచేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బందారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ విశ్వభారతి విద్యా సంస్థల టీచర్ల నిర్విరామ కృషి, విద్యార్థుల ప్రతిభ ఈ అవార్డుకు నిదర్శనమని తెలిపారు.

## తన సొంత ఖర్చులతో అంగన్వాడి కేంద్రానికి ఫ్యాన్లు అందజేత

**శివంపేట,ఏప్రిల్ 17,మన సాక్షి:**



శివంపేట మండలంలోని పాంబండ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలు చదువుకుంటున్న విషయం తెలిసింది చాలా ఇబ్బందులు ఉన్న ఉండడంతో అంగన్వాడి కేంద్రంలో ఫ్యాన్లు కరెంటు లేక ఇబ్బందులు పడుతున్న దృష్టి తనకు వచ్చిందని ఈ సందర్భంగా వెంటనే స్పందించి ఆ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అకముల మైసయ్య యాదవ్ తన సొంత ఖర్చులతో ఫ్యాన్లు అంగన్వాడి కేంద్రానికి ఇప్పించడం జరిగింది అని చెప్పారు. పంచాయతీ సభ్యులు వడ్ల నరసింహ చారి కృష్ణ కుమ్మరి దశరథ పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మాజీ డిజిపి జితేందర్ కు ఘన స్వాగతం

**శివంపేట,ఏప్రిల్ 17,మన సాక్షి:**



మెదక్ జిల్లా మండల కేంద్రమైన శివంపేట ఎంతో ప్రతిష్టాత్మకంగా కొలువైన బాగాలా ముఖి శక్తిపీఠం దేవాలయాల్ని తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జితేంద్ర దంపతులు అయినా రేణుక గోయి.బగలాముఖి అమ్మ వారిని దర్శించుకోవడానికి వచ్చిన సందర్భంగా మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా. సర్పంచ్ ఆర్ వెంకటేశం. పెద్ద గొట్టుముక్కల సర్పంచ్ మోకాల నవీన్ కుమార్. పంచాయతీ సభ్యులు తదితరులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలను మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా అందజేశారు అమ్మవారి ఆలయంలో మాజీ డిజిపి జితేంద్ర. దంపతులు అర్చన హోమాలు ప్రత్యేక పూజలు చేసి స్వామివారి అమ్మవారి ఆశీస్సులు పొందారు అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో గొప్ప విషయమని వారు అన్నారు. భక్తులు తదితరులు ఉన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సాయం

**వెల్దండ,ఏప్రిల్ 17,మన సాక్షి:**



మండల పరిధిలోని కుందారం తండా గ్రామ పంచాయతీకి చెందిన లాలు తండాలో గురువారం రాత్రి రాత్లవత్ సాలీ అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ నుంచి ఉప్పల వెంకటేశ్ గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా వారి కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయంగా రూ.3000 రూపాయలు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో లక్ష్మణ్, వెంకటేశ్,రవి, చరణ్,లక్పతి,రవి , నందు,లక్మన్, ఛత్రూ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ చేయూత

**ఆమనగల్లు,ఏప్రిల్ 17,మన సాక్షి:**



ఆమనగల్లు మండల పరిధిలోని మేడిగడ్డ తాండ కు చెందిన మూడవత్ శ్రీను నాయక్ ఇటీవలే అకస్మాత్తుగా మృతిచెందారు. శుక్రవారం మేడిగడ్డ తాండ మాజీ సర్పంచ్ అంబర్ సింగ్ మృతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ముందుగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్ రాథోడ్,వార్డు మెంబర్ సీతారాం,కవిత మణిపాల్, నాయకులు రఘు, హరిలాల్,పురుషోత్తం, మేగ్య, మల్లేష్, సోంల,రవి, శివ, తులసి రామ్, లు పాల్గొన్నారు.

## తేజస్వి సూర్య బేషరతుగా క్షమాపణ చెప్పాలి

**ఆమనగల్లు,ఏప్రిల్ 17,మన సాక్షి:**

పార్లమెంట్ వేదికగా తెలంగాణ ఆంధ్ర విభజనను ఇండియా పాకిస్తాన్ విభజనతో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య పోల్చిన వ్యాఖ్యలు సరికాదని తెలంగాణ ప్రజలకు ఆ ఎంపీ క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఖలీల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల పోరాటం తెలంగాణ బిడ్డల బలిదానాలు ఉద్యమాన్ని తెలంగాణ ఏర్పాటుపై బీజేపీ విషం చిమ్మడం మానలేదని అందుకు నిదర్శనమే కర్ణాటక బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య అనుచిత వ్యాఖ్యలని విమర్శించారు. త్యాగాలు సుదీర్ఘ పోరాటంతో సిద్ధించిన తెలంగాణను తక్కువ చేసి మాట్లాడటం తగదని ఈ వ్యాఖ్యలపై బీజేపీ సి ఎన్ జి ఎంపీ లు మౌనం వహించడం విచారకరమన్నారు.తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.

## శ్రీభగలా ముఖి శక్తిపీఠం దేవాలయంలో ప్రత్యేక పూజలు



**శివంపేట,ఏప్రిల్ 17,మన సాక్షి:**

శివంపేట మండలం కేంద్రమైన శివంపేట్ లో ఎంతో ప్రతిష్టాత్మకంగా కొలువైన శ్రీ భగలా ముఖి శక్తిపీఠ దేవాలయంలో అమావాస్య సందర్భంగా మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా ఆధ్వర్యంలో హోమాలు అర్చనలు పత్రిక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలు పూలు పండ్లు సమర్పించి తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు ప్రధాన పూజారి యస్ వెంకటేశ్వర్ల శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పతిక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా ఆధ్వర్యంలో వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆయా గ్రామాల నుండి భారీ సంఖ్యలో భక్తులు వచ్చి తమ తమ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ సర్పంచ్ ఆర్ వెంకటేశం పంచాయతీ సభ్యులు గ్రామస్తులు భక్తులు వారి సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

## లే - అవుట్ల విషయంలో అధికారులు జాగ్రత్తలు పాటించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 17, మన సాక్షి :**



లే ఆవుట్ల అనుమతుల విషయంలో అధికారులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరించి లే - అవుట్ లకు అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిక్ట్ లే అవుట్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లేఅవుట్ల అనుమతుల జారీ విషయంలో అధికారులు అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనుమతుల కోసం కమిటీ కి వచ్చిన జిల్లా కేంద్రానికి సంబంధించి నాలుగు లేఅవుట్ల దరఖాస్తుల పై అన్ని శాఖల అధికారుల క్లియరెన్స్ ను కలెక్టర్ అడిగారు. అయితే లే అవుట్ కమిటీ కి వచ్చిన నాలుగు లే అవుట్ లలో రెండు లే అవుట్ లకు కలెక్టర్ అధ్యక్షతన కమిటీ అనుమతులు జారీ చేసింది. మిగతా రెండు లే అవుట్ల అనుమతులను కమిటీ నిరాకరించింది. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఫణీంద్ర రెడ్డి, , పంచాయతీరాజ్ ఈ ఈ బ్రహ్మానందరెడ్డి, డిటిసిపిఓ కిరణ్, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ,ఆర్ అండ్ బి, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వంశీకృష్ణను కలిసిన గుర్రం కేశవులు

**ఆమనగల్లు,ఏప్రిల్ 17, మన సాక్షి:**



ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాగర్ కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా మరోసారి బాధ్యతల స్వీకరించిన ఎమ్మెల్యే వంశీకృష్ణను గుర్రం కేశవులు సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ తన కుమారుడు డాక్టర్ యశ్వంత్ వివాహ ఆహ్వాన పత్రికను గుర్రం కేశవులు కు అందజేశారు.

# పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 17, మన సాక్షి:**




తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు పెద్ద ఎత్తున ధర్నా శుక్రవారం కార్యక్రమాలు నిర్వహించారు. వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు తమ న్యాయమైన కోరికల సాధనలో పోరాట కార్యక్రమంలో భాగంగా నేడు ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 500 పైగా ఉద్యోగులు పెన్షనర్లు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా టి జాక్ చైర్మన్ సైదులు టాప్రా నాయకులు గర్దాస్ సత్యనారాయణ టీఎస్ యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరెడ్డి అదేవిధంగా టిఆర్టి నాయకులు పిఎన్జిఓ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని 15 లక్షల 25 వేల మంది ఉద్యోగులు 206 సంఘాలకు సంబంధించిన తెలంగాణ ఉద్యోగుల గెలిచిన అధికారుల ఉపాధ్యాయుల సంఘాల స్థాయి సమావేశం ప్రకారం కోరికల సాధనకై దశల వారి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా పిఆర్సి కమిషన్ రిపోర్ట్ను తెప్పించుకొని జూన్ 2లోపు అమలు చేయాలని ప్రభుత్వం పెండింగ్ బిల్లు కొరకు నెలకు 700 కోట్లు విడుదల చేసినప్పటికీ అవి సరిపోవడం లేదని దాన్ని 13 వేలకు కోట్ల పెంచాలని కోరారు. ముఖ్యంగా ఉద్యోగుల ఆరోగ్య కార్డులపై మంత్రివర్గ ఉప కమిటీ తీసుకున్న నిర్ణయం మేరకు వెంటనే అమలు చేయాలని కొత్త ఈహెచ్ఎస్ స్కీం విధివిధానాలను వెంటనే రూపొందించి మే ఒకటో తేదీన ఉద్యోగులకు పెన్షనర్లకు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రామ్ రెడ్డి మధుసూదనాచారి గుప్తా సత్యనారాయణరావు రమణారెడ్డి కృష్ణమూర్తి మొదలగు వారు పాల్గొన్నారు.

# విద్యానగర్ బస్తి హిందూ సమ్మేళనం బ్రోచర్ ఆవిష్కరణ

**నల్లగొండ,ఏప్రిల్ 17,మన సాక్షి.**



ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ ధర్మాన్ని హిందువుల ఐక్యతను చాటి చెప్పేందుకు హిందువుల భాగస్వామాన్ని కోరుకుంటూ వాడ వాడలా హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఈ నెల 23న విద్యానగర్ బస్తీ హిందూ సమ్మేళనాన్ని ఆర్య సమాజ్ పక్కన ఉన్నఅక్షర గ్రూప్ ఆఫ్ స్కూల్ లో నిర్వహించే హిందూ సమ్మేళనం సంబంధించిన బ్రోచర్ను శుక్రవారం స్థానిక రామాలయంలో సమ్మేళనం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ సమ్మేళనంలో విద్యానగర్ బోయవాడ ఆర్టీసీ కాలనీ సతీష్ నగర్ నేతాజీ నగర్ ఆండాల్ విధి శ్రీనివాస్ నగర్ కాలనీ పద్మావతి కాలనీ చెందిన హిందూ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. భారతదేశానికి ఆత్మ ప్రాణం హిందూ ధర్మం అని హిందూ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించడం దేశాన్ని ప్రతిష్ట పరచడమే హిందూ సమ్మేళనం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నేతి రఘుపతి, నన్నూరి రామిరెడ్డి ప్రదీప్, మురారి శెట్టి శంకర్ నందిని,గోపికృష్ణ, మాధవి, శ్రీలత,హేమ, సౌమ్య,లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కేతేపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**



ఉపాధి హామీ కార్మికులకు రెండు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 21న కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలలో ఉపాధి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య పిలుపునిచ్చారు. కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో ఉపాధి పని ప్రదేశాన్ని శుక్రవారం సందర్శించి ఉపాధి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కార్మికులు పనిచేయడానికి వి.బి.జి . రామ్ జి.కొత్త చట్టం ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని గత చట్టంలో ఉన్నటువంటి సౌకర్యాలు తొలగించిందని, పనిచేయడానికి ఐ క్యాప్షన్ వస్తేనే పనికి తీసుకుంటున్నారు లేకుంటే కార్మికులు పనికి దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 21న కేతేపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద జరుగు ధర్నాలో కార్మికులు పెద్దఎత్తున పాలుగొనాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యకాస కేతేపల్లి మండల కార్యదర్శి చౌగొని నాగయ్య , వ్యవసాయ కార్మికులు కిన్నెర, దుర్గ, మణెమ్మ, ఆకారపు వీరమ్మ, బొజ్జ కోటేశ్వరమ్మ, బొజ్జ వెంకటమ్మ, చింతకాయల మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్సిని వెంటనే ప్రకటించాలి



**మిర్యాలగూడ, ఏప్రిల్ 17, మన సాక్షి:**

జేఏసీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన పిఆర్సిని ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 2024 నుంచి అమలు పరచాల్సిన పిఆర్సిని ప్రభుత్వం బుట్ట దాఖలు చేసిందన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్ బిల్లులు అమలుకు నోచుకోవడం లేదనీ దీంతో ఉద్యోగ ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. తక్షణం పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని జూన్ 2 నుండి నూతన పిఆర్సి అమలు పరచడంతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయుల ఆరోగ్య కార్డులను సమర్థవంతంగా అమలుపరిచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలో భాగంగా సిపిఎస్ విధానాన్ని రద్దు పరచి ఓపిఎస్ ను అమలుపరచాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ ,ఎస్టియు నాయకులు శ్రీనివాస్,బాలునాయక్ పిఆర్టియు నాయకులు నరసింహస్వామి, సైదయ్య, యూటిఎఫ్ నాయకులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు నరేందర్, ఝాన్సీ,లలిత,నీలిమా, తిరుపతమ్మ,విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణ ఆదర్శప్రాయుడు..!



**మిర్యాలగూడ, ఏప్రిల్ 17, మన సాక్షి:**

మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ అందరికీ ఆదర్శప్రాయుడని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగోండి మురళి యాదవ్ లు అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా స్థానిక అమరవీల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూల దండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, ఉపరాష్ట్రపతి, రాష్ట్రపతిగా దేశ ప్రజల కోసం విశేష కృషి చేశారని అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి రాధాకృష్ణుడని తెలిపారు. ఆ వారు సూచించిన మార్గం అన్ని వర్గాలకు ఆచరణనియమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సామాజికవేత్త మోసిన్ అలీ రామ భీమ్లా నాయక్, రాంబాబు, లక్ష్మణ్,పూర్ణచందర్, భరత్,అరవింద్,భూక్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీల ఫ్లెక్సీల దహనం

**నేరేడుచర్ల, ఏప్రిల్ 17, మన సాక్షి:**



రాష్ట్రానికి చెందిన 8 మంది బిజెపి ఎంపీల ఫ్లెక్సీల దహనం బిజెపికి చెందిన కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ -ఆంధ్ర విభజన భారత్ -పాక్ విభజనతో పోల్చడాన్ని నిరసిస్తూ సిపిఐ- బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రానికి చెందిన 8 మంది ఎంపీల ఫ్లెక్సీలను దహనం చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ మాట్లాడుతూ.... గతంలో కూడా ప్రధాని నరేంద్ర మోడీ ఒక సందర్భంలో తల్లిని చంపి బిడ్డలు వెలికి తీశారని వ్యాఖ్యానించారని తెలంగాణ పై తన అక్కసు వెళ్ళగక్కారని నేడు అదే పార్టీకి చెందిన కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య కూడా పార్లమెంటు సాక్షిగా తెలంగాణ -ఆంధ్ర విభజన భారత్ - పాక్ విభజన లాంటిదని వ్యాఖ్యానిస్తే రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అలా మాట్లాడలేదని తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని పార్లమెంటు రికార్డులు పరిశీలిస్తే నిజానిజాలు తెలియవా అని అప్పుడు కిషన్ రెడ్డి తల ఎక్కడ పెట్టుకుంటారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు పెరుమాళ్ళ సతీష్ కల్లూరు మాజీ సర్పంచ్ నాగరాజు మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను తక్కెళ్ళ నాగార్జున బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ మండల అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ ఆర్ఎంపీ ఆర్ఎంపీ డాక్టర్ల సంఘం నాయకుడు అవిరేడ్ల గురవయ్య బండి శ్రీనివాస్ దోమకొండ మనోజ్ పాల్గొన్నారు.

# వివోఏల డిమాండ్ ల సాధనకు కలిసి నడుద్దాం..!

**నారాయణపేట టౌన్,ఏప్రిల్ 17, మన సాక్షి :**



వి ఓ ఏ ల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అందరం ఏకతాటిపైకి వచ్చి కలిసి నడుద్దామని వి ఓ ఏ ల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మాధవి పిలుపునిచ్చారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో వివోఏల ఉద్యోగుల సంఘం జిల్లా కమిటితో రాష్ట్ర కమిటీ ముఖాముఖి సమావేశం జిల్లా అధ్యక్షుడు కృష్ణ అధ్యకతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులు గా రాష్ట్ర అధ్యక్షురాలు మారిపెల్లి మాధవి పాల్గొని మాట్లాడుతూ వివోఏల రాష్ట్ర కమిటీ గత ప్రభుత్వంలో సాధించిన విషయాలు వివోఏ లతో చర్చించడం జరిగింది. వివో ఏ లతో ముఖాముఖి వారి సమ స్యలు , అడిగి తెలుసుకు న్నారూ. నారాయణపేటలో అన్ని మండలాల కమిటీలు ఏర్పాటు చేయాలి అన్నారు. జిల్లా కమిటీని పటిష్టం చేయాలి అన్నారు. ఇప్పుడు ఎస్ ఆర్ ఈ పి సీఈవో పరిధిలో పరిష్కరించిన అంశాలు ప్రభుత్వం నుండి ఇంకా సాధించాల్సిన అంశా లు చెబుతూ నూతన ఉత్తేజం నింపారు. వేతనాలు ప్రభు త్వం పెంచకుండా జాప్యం జరిగినచో రాష్ట్ర కమిటీ ఏ కార్యక్రమం చేసినా ఎలాంటి ఉద్యమం చేయడానికి అయినా సిద్ధంగా ఉండాలి అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, రాష్ట్ర కోశాధికారి నరసిం హ ,వర్కింగ్ ప్రెసిడెంట్ మొయినొద్దీన్ , జిల్లా కార్యదర్శి గోపాల్, గౌరవ అధ్యక్షులు నర్సిములు, కోశాధికారి నరేష్, 5 మండ లాల అధ్యక్షులు, కార్యద ర్శులు నాయకులు మంది వివో ఏ లు పాల్గొన్నారు.

# ఎనుముల తిరుపతిరెడ్డిని కలిసిన రెడ్డి శ్రీనివాస్..!



**కొడంగల్,ఏప్రిల్ 17,మన సాక్షి:**

కొడంగల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతి రెడ్డిని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ సతి సమేతంగా శుక్రవారం హైదరాబాద్ లో తిరుపతి నివాసంలో కలవడం జరిగింది. నూతన దంపతులను తిరుపతిరెడ్డి ఆశీర్వదించారు. అనంతరం కొడంగల్ నియోజకవర్గం లో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహిపాల్, నాగప్ప, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి..!

**చింతపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**



హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై ముత్యాల రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ పట్టణ కేంద్రానికి చెందిన సూర్య గిరిధర్ గౌడ్ 28 సంవత్సరాలు, అతని మిత్రుడు అవినాష్ లు ఇరువురు కలిసి సొంత పనిపై మల్లేపల్లి కి టీఎస్ 06 ఎఫ్ సి 1728 నెంబర్ గల కారులో వెళ్లి హైదరాబాద్ కు వెళ్తుండగా చింతపల్లి మండల పరిధిలోని పోలేపల్లి రాంనగర్ గేట్ సమీపంలో, హైదరాబాదు నుండి మల్లేపల్లి వైపు వెళ్తున్న టిఎన్ 04 ఏ ఆర్ 2372 నెంబర్ గల లారీ ఎదురుగా వస్తున్న మారుతి డిజైర్ కారు ను బలంగా ఢీ కొట్టింది. దీంతో కారు డ్రైవింగ్ చేస్తున్న సూర్య గిరిధర్ గౌడ్ 28 సంవత్సరాలు కు తీవ్ర గాయాల అక్కడికక్కడే కారులోనే మృతి చెందారు. అతని స్నేహితుడు అవినాష్ కు తీవ్ర గాయాలు కావడంతో సమీపంలో ఉన్న మాల్ లో ని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతుని అన్న సూర్య అరవింద్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి శవాన్ని పోలీసులు దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- నగర మేయర్ మహంకాళి స్వామి



**గోదావరిఖని,ఏప్రిల్ 17,మన సాక్షి:**

నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. వార్డు సందర్శనలో భాగంగా శుక్రవారం 33 వ డివిజన్ అన్నపూర్ణ కాలనీ లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య , స్థానిక కార్పొరేటర్ మెరుగు భూలక్ష్మి తో కలిసి పర్యటించారు. ఈ సంధర్భంగా పలు వీధులలో స్థానికులు రోడ్డు మీదకు వచ్చేలా ఇంటి ముందుకు ర్యాంప్ నిర్మించడం, ఇంటి ముందు పిచ్చి చెట్లు పెరుగుతున్నా పట్టించుకొకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అంబులెన్స్ ,ఆటో లు కూడా రాలేనశీతగా దారి ఇరుకుగా మారిన నేపథ్యంలో పిచ్చి చెట్లు తొలగించి , అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను నరికివేయించారు. కాలువల్లో నిండిన పూడికను తొలగింపజేసి మురుగు నీరు నిలువ ఉండకుండా సాఫీగా ప్రవహించడానికి మునిసిపల్ పారిశుద్ధ్య సిబ్బంది సహకారంతో మార్గం సుగమం చేయించారు. ఎవరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొకపోయినా , చెత్త బయట పడవేసినా ఫోటో తీసి పంపిస్తే నగర పాలక సంస్థ సానిటరీ విభాగం సిబ్బంది వచ్చి జరిమానా విధిస్తారని అన్నారు. రోడ్ల మీద ఇసుక , కంకర కుప్పలు వేసి రోడ్డు బ్లాక్ చేసినా మెటీరియల్ మున్సిపల్ స్వాధీనం చేసుకుంటుందని అన్నారు. రోడ్డుకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను కూడా ప్రక్కకు తరలించడానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మేర కాలనీ లో ఉన్న పెద్ద కాలువలో చైన్ జె సి బి తో పూడిక తొలగింపు పనులను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్.ఇ. గురువీర, ఇ. ఇ. పి.వి.రామన్, డి.ఇ షాబాజ్, ఆఫ్తాబ్, ఎ ఇ తేజస్విని, మీర్, టి పి ఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ , మెప్మా ఆర్ పి లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నిక..!

**వేములపల్లి,ఏప్రిల్ 17, మన సాక్షి:**



హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ప్రజానాట్యమండలి రాష్ట్ర మూడవ మహాసభల లో..నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని రావులపెంట గ్రామానికి చెందిన పల్లా ప్రసాద్ రెండవసారి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజానాట్య మండలి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సంఘం అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తానని అన్నారు.

# అపరిస్కృత సమస్యల పరిష్కారం కోసం జేఏసీ నిరసన ప్రదర్శన

**మిర్యాలగూడ, ఏప్రిల్ 17, మన సాక్షి:**



అపరిస్కృతంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల ప్రధాన సమస్యలైన పిఆర్సి డి ఏ పెండింగ్ బిల్లుల చెల్లింపు ప్రమోషన్లు మౌలిక వసతుల కల్పన కొరకు టీజీ జేఏసీ కార్యాచరణలో భాగంగా శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెం నందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు బొలిశెట్టి బిక్షపతి, గుడిపాటి కోటయ్య లు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా అపరిస్కృతంగా ఉన్న సమస్యలైన ఆరు డిఏలను మూడు సంవత్సరాలు గడిచినా వేసిన పిఆర్సి కమిటీ నివేదికను సమర్పించకపోవడం, అలాగే ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ప్రమోషన్లు కల్పించడం, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించకపోవడం వంటివి ప్రభుత్వం చేయకపోవడం వల్లనే దశలవారీగా జేఏసీ కార్యక్రమాలు ప్రారంభించిందని అందులో భాగంగానే నేడు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారని, అపరిస్కృత సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో పోరాటానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్లు ధాన్యం దిగుమతి వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నలగొండ , ఏప్రిల్ 17,మన సాక్షి**



శుక్రవారం కలెక్టర్ బి చంద్రశేఖర్ తన ఛాంబర్ లో జిల్లాలోని రైస్ మిల్లర్లు, ధాన్యం సేకరణకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.కొనుగోలు కేంద్రాలకు రబీ ధాన్యం పెద్ద ఎత్తున వస్తున్నందున రైస్ మిల్లర్లు జాప్యం చేయకుండా మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెనువెంటనే అన్లోడ్ చేసుకోవాలని ఆదేశించారు. వివిధ కారణాలతో మిల్లుల వద్ద లారీలు అన్లోడ్ కాకుండా నిలిచిపోకూడదన్నారు.రబీ ధాన్యం సేకరణలో మిల్లర్లు రైతుల పక్షాన నిలబడి వారికున్న పూర్తి సామర్థ్యంతో వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు అన్లోడ్ చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలలో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, మరో 15 రోజుల్లో మరో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉన్నందున మిల్లర్లు పూర్తి సామర్థ్యంతో పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. తాలు, లారీలు తదితర కారణాలతో ఎలాంటి కొర్రీలు విధించకుండా ధాన్యాన్ని దించుకోవాలని, ఈ విషయంలో రైతులకు పూర్తి సహకారం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి నోటిఫైడ్ లారీలను ఏర్పాటు చేయమని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను ఆదేశించారు. ఈ విషయంలో మిల్లర్లతో పాటు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు సహకరించాలన్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు పూర్తిస్థాయిలో లారీలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మిల్లర్ల సమస్యలనుసానుకూలంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, బ్యాంకు గ్యారెంటీ, మిల్లర్ అగ్రిమెంటు సమర్పించని మిల్లర్లు తక్షణమే ఇవ్వాలని ఆదేశించారు.ధాన్యం సేకరణలో ఎట్టి పరిస్థితులలో రైతులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించవద్దని ఆయన తెలిపారు. అధిక ఉష్ణోగ్రతలు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చిన దాన్యం తడవకుండా,పాడవకుండా ముందుగానే కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం లోడింగ్ లో ఒకే వెరైటీని మాత్రమే లోడ్ చేసి పంపించాలని, "ఏ" గ్రేడ్ ధాన్యంతో కామన్ వెరైటీలు కలిపి పంపించకూడదని చెప్పారు. ఇప్పటివరకు ఆయా మిల్లుల వారిగా దిగుమతి చేసుకున్న ధాన్యం వివరాలపై నివేదిక ఇవ్వాలని జిల్లా పౌర సరఫరాల అధికారిని కలెక్టర్ ఆదేశించారు. యుద్ధ ప్రాతిపదికన వారం రోజులపాటు

ప్రత్యేక డ్రైవ్

నిర్వహించి ధాన్యం అన్లోడింగ్ వేగవంతం చేయాలని చెప్పారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, రబీ ధాన్యం సేకరణ పై మిల్లర్లకు పలు సూచనలు చేశారు.పౌరసరఫరాల జిల్లా అధికారులు వెంకటేశం, రామ్ పతి నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, డి సి ఓ పత్యా నాయక్ ,జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నారాయణ, శ్రీనివాస్ ,తదితరులు ఉన్నారు

## పారిశుద్ధ పనులు పర్యవేక్షణ

**హాలియా,ఏప్రిల్ 17,మన సాక్షి:**



ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం మున్సిపాలిటీ సిబ్బంది నిర్వహిస్తున్న పారిశుద్ధ పనులను హాలియా మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రా రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హాలియాలోనీ మెయిన్ రోడ్డు లో ఉన్నటువంటి హరితహారం మొక్కలకు చుట్టూ పాదులను తీపించి కలుపు మొక్కలను తీయించారు.అదేవిధంగా పేరురూ రోడ్డులో నీ పంట కాలువ వెంబడి ఉన్న మట్టి కుప్పలను ,రాళ్లను, చెత్తాచెదారం ను శానిటేషన్ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రం చేపించారు.

## అంగన్వాడిలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలి



**చింతపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**

అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేసే దిశలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న పోషణ అభియాన్ కార్యక్రమాన్ని, పోషణ పక్ష కార్యక్రమాలను బాధ్యతాయుతంగా నిర్వహించాలని గొడకొండ్ల సర్పంచ్ కాశగోని వెంకటయ్య, సిడిపిఓ సక్కుబాయి పేర్కొన్నారు. శుక్రవారం చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామ పంచాయతీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పోషణ అభియాన్ పోషణ పక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు,చిన్నపిల్లలకు ఇచ్చే పౌష్టిక ఆహార పదార్థాలు సక్రమంగా అందించాలన్నారు. జీరో నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి సెంటర్ లో చేర్పించి పోషకాహార పదార్థాలు అందించాలని సూచించారు. అదేవిధంగా బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పదార్థాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా అంగన్వాడి టీచర్లు శ్రద్ధ వహించాలన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పౌష్టికాహార విలువలపై తగు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి ఖలీల్ బేగ్, పంచాయతీ కార్యదర్శి మురళి,వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అందుబాటులోకి హెచ్.పి.వి వ్యాక్సిన్..!

**అనంతగిరి,ఏప్రిల్ 17,మన సాక్షి:**



అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ ఫిరోజ్ ఏర్పాటు చేసిన మండల అధికారుల టాస్క్ ఫోర్ సమావేశంలో మాట్లాడుతూ మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన పెంచాలని, అట్టి క్యాన్సర్ నిరోధానికి ప్రభుత్వం హెచ్ పి వి వ్యాక్సిన్ అందుబాటులోకి తెచ్చిందని, 14 సంవత్సరాలు నిండి ఉండి 15 సంవత్సరాల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ మండల వ్యాప్తంగా త్వరలో ఇవ్వనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్, ఐసిడిఎస్ సిడిపిఓ పారిజాత, సూపర్వైజర్ సూపర్వైజర్ రజిని, హెచ్ ఈ ఓ ఉపేందర్ సూపర్వైజర్ ఉమామహేశ్వరి యాతాకుల మధుబాబు,ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం..!

**పెన్ పహాడ్, ఏప్రిల్ 17,మన సాక్షి:**




సూర్యాపేట జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు భాగస్వాములు కావాలని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఎయిడ్ సంస్థ బాధ్యులు వగ్గు సోమన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మస్జీద్ – ఏ – బిలాల్ లో అక్షయ తృతీయ కార్యక్రమంలో భాగంగా బాల్యవివాహాల నిరోధక చట్టం 2006 పై ఖాజాలకు ,ముస్లిం పెద్దలకు అవగాహన కల్పించి బాల్య వివాహాలు వ్యతిరేకిద్దాం బాలికల హక్కులను కాపాడుదాం అని ముస్లిం మత పెద్దలతో సోమన్న ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్ట ప్రకారం నేరమని, అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయి 21 సంవత్సరాల లోపు పెళ్లిళ్లు చేస్తే చట్ట ప్రకారం నేరమని బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే ప్రోత్సహించిన వారికి, వివాహంలో పాల్గొన్న వారికి చట్టప్రకార శిక్షలు తప్పవని తెలిపారు. బాల్య వివాహాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఇమామ్ మౌలానా సాదత్ హుస్సేన్ కాస్మి, మత పెద్దలు షేక్ లతీఫ్, చాంద్ , షేక్ సైదులు, షేక్ గులాం,రహీమ్, అల్లి సాబ్, షేక్ సయ్యద్ , జానీ, బికం,ఖాదర్, జమాల్, తదితరులు పాల్గొన్నారు.

## చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సమాచారం

**అనంతగిరి,ఏప్రిల్ 17,మన సాక్షి:**



అనంతగిరి మండలం పాలవరం గ్రామ శివారులోని పంట పొలాలలో సుబ్బులు, వయస్సు 7 సంవత్సరాలు,అను ఒక మైనర్ అమ్మాయి బాతులు మేపుతున్నదని గుర్తించి పాలవరం గ్రామంలోని యువకులు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కి సమాచారం ఇచ్చినారు. ఆ సమాచారం మేరకు ఐసిడిఎస్, ఐసిపిఎస్, సిహెచ్ఎల్, 1098 స్టాఫ్ వారు అక్కడికి వెళ్లి ఆ పాపను అనంతగిరి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చినారు. పాపతో మాట్లాడగా పాప యొక్క తల్లిదండ్రులైన సుబ్బయ్య, లక్ష్మి అనువారు గత నాలుగు సంవత్సరాల క్రితం బాతుల యజమాని అయిన పాలకుర్తి శ్రీకాంత్ సన్నాఫ్ ఏడుకొండలు వయసు 30 సంవత్సరాలు అతని వద్ద ఉంచి వెళ్ళిపోయినారని తెలిపినది. అప్పటినుంచి యజమాని అయిన పాలకుర్తి శ్రీకాంత్ ఈ బాలికను తమ ఇంట్లో పెట్టి చాకిరి మరియు బాతులు మేపించడం, అదేవిధంగా కొట్టడం, తిట్టడం జరుగుతుంది అని తెలిపింది. ఇట్టి విషయంలో చైల్డ్ ఆఫీసర్ శ్రీమతి నిమ్మగడ్డ శేషారత్నం, సహాయక కార్మిక అధికారి కోదాడ ఫిర్యాదు మేరకు పాలకీర్తి శ్రీకాంత్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది. అని సిహెచ్ లింగారెడ్డి, ఏఎస్ఐ తెలిపారు.

## ఉపాధ్యాయుల సమస్యల పై ఆర్డీవో కు వినతి

**పెన్ పహాడ్,ఏప్రిల్ 17,మన సాక్షి:**



ఉపాధ్యాయుల దీర్ఘకాలికంగా ఉన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని సూర్యాపేట రెవెన్యూ డివిజనల్ అధికారి వేణు మాధవరావుకు,తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేసినారు. ఉపాధ్యాయుల పలు సమస్యల పైటి జి ఈ జె ఏ సి రాష్ట్ర కార్యవర్గం తీసుకున్న నిర్ణయంలో భాగంగా తెలంగాణ ఉద్యోగులు, ఉపాధ్యాయులు భోజన విరామం తర్వాత మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయానికి పెద్ద ఎత్తున చేరుకొని మండలంలో లోని పి ఆర్ టి యు – టీఎస్ డి టి ఎఫ్ , టీఎస్ యుటిఎఫ్ , టి పి పి ఎఫ్ , టీ పి యు ఎస్ ,పి జి టి యు ఎస్ , యు టి ఎఫ్ , వివిధ సంఘాల బాధ్యులు రాష్ట్రంలో దీర్ఘకాలికంగా ఉన్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, పి. ఆర్. సి ,. డి. ఏ , పెన్షనర్ల ల బకాయిలను వెంటనే చెల్లించాలని, నిరసన వ్యక్త పరిచి వినతి పత్రం అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సంధ్యాల వినోద్, అల్లాడి సత్యనారాయణ, జి.ఆనంద భాస్కర్, రంజీ,శక్రునాయక, నాగయ్య, బోలెడ్డు. నరేందర్, జి.వెంకటేశ్వర్లు, ధనేశ్వ ర్ రావు, శైలజ,సంధ్యారాణి, పావని,రఫీ యా బేగం, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించుకోవాలి



**గరిడేపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**

గరిడేపల్లి మండల కేంద్రంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్ మాట్లాడుతూ మోటార్ సైకిల్ నడుపుతున్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ప్రతి ఒక్కరు సీట్ బెల్ట్ ధరించాలని సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించకుండా ప్రతి కుటుంబం యాక్సిడెంట్ కాకుండా కాపాడుకోగలరనీ తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు మోటర్ సైకిల్ ఇవ్వకూడదని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ ఉపాధ్యాయుడు జి. సాయిలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు. సీఆర్పీ రాతికిది రామకృష్ణ , అమరారపు అశోక్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమం



**నేరేడుచర్ల,ఏప్రిల్ 17, మన సాక్షి:**

నేరేడుచర్లలో అమావాస్య సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి సేవా సమితి వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో వాసవి సేవా కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాసరావు కందిబండ శ్రీనివాసరావు కొత్త లక్ష్మణ్ ఉప్పల పుల్లయ్య సత్యనారాయణ కుక్కండ్ల వెంకటేశ్వర్లు చెక్క లక్ష్మణ్ చందా కిషన్ వీరబెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ స్కూల్లో దోమల మందు పిచికారి

**గరిడేపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**



గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య మరియు డాక్టర్ వి నరేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి డాక్టర్ కేజీబీవీ స్కూల్ ని సందర్శించి దోమల మందు పిచికారి చేయించడం జరిగినది,సీజన్ వ్యాధుల గురించి మరియు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిలువ ఉండటం వలన దోమలు స్థావరం ఏర్పాటు చేసుకొని అవి కొట్టడం వలన మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వ్యాధులు రావడం జరుగుతుందని చెప్పారు కలుషితమైన ఆహార పదార్థాలు ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన టైఫాయిడ్ నీల విరోచనాలు బంక విరోచనాలు అలరా సంభవించే అవకాశం ఉన్నందున,వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని వేడివేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని నీళ్లు కాచి వడబోసి త్రాగాలని అవగాహన నిర్వహించడం జరిగినది బాలికలకు అందరికీ హెచ్పీవీ వ్యాక్సిన్ మరియు వడదెబ్బ గురించి అవగాహన కల్పించడం జరిగింది హెచ్ పి వి వ్యాక్సిన్ 14 సంవత్సరాల పిల్లలు తీసుకొని క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్పీవీ వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నది కాబట్టి 14 సంవత్సరాల బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ తీగల నరసింహ, సూపర్వైజర్ వెంకటరమణ,ఏఎన్ఎం అంజలి, స్కూల్ సిబ్బంది గ్రామపంచాయతీ, సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు

## వెంకట్రాంపురంలో ఆయుష్మాన్ ఆరోగ్య క్యాంప్


**గరిడేపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గరిడేపల్లి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఎక్రే క్యాంపు శిబిరాన్ని వెంకట్రాంపురం గ్రామంలో సర్పంచి కీసర వెంకటరమణ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి.నరేష్ మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య శిబిర్ క్యాంపు ఎక్రే క్యాంపు టీబి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశాన్ని చేరత దేశంగా మార్చే లక్ష్యం వేగవంతం చేయటానికి నిర్వహించే 100 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం ద్వారా క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు స్ఫుటం పరీక్షలు, ఎక్రే పరీక్షలు చేయడం జరిగినది. సైట్ టీబీ ఇంజక్షన్ వేయటం వలన ముందస్తుగా వ్యక్తి శరీరంలో బ్యాక్టీరియా ఉన్నదా లేదా ముందస్తుగా తెలుసుకునే ఇంజక్షన్ ను సైట్ టీబీ అంటారు ఎక్రే ద్వారా ఊపిరితిత్తులు ఏ విధంగా పనిచేస్తున్నాయి తెలుసుకోవడం జరుగుతుందన్నారు రోడ్లపై దొరికే పానీయాలు తీసుకోకూడదని కోరారు ప్రతి గ్రామపంచాయతీ అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పోస్ట్ ఆఫీస్ ఫీల్డ్ అసిస్టెంట్ రేషన్ డీలర్ల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని చెప్పారు అత్యవసర పరిస్థితులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు వైద్య సేవలు వినియోగించుకోవాలని డాక్టరు తెలిపారు

## వేబ్రిడ్జ్ మోసం...రైతుల కష్టానికి నష్టం

**గరిడేపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**




వేబ్రిడ్జ్ మోసంతో రైతుల కష్టానికి నష్టం వాటిల్లిన సంఘటన సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం తాళ్ళ మల్కాపురం గ్రామంలోని వేబ్రిడ్జ్ మోసం వెలుగులోకి వచ్చింది.తూకం వేయడంలో అవకతవకలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.వెలిదండ గ్రామానికి చెందిన గండు సతీష్ ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట పైరు బోరెంలో పోసుకుని తాళ్ల మల్కాపురం శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి లో వేమెంట్ పెట్టగా 4440 కాంటా వచ్చింది.అక్కడ నుంచి మిర్యాలగూడ వైష్ణవి మిల్లుకి పోగా అక్కడ కూడా వేమెంట్ పెట్టడంతో 4560 కాంట వచ్చింది.120 కేజీలు తక్కువ రావడంతో రైతు శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి యాజమాన్యం యమగాని అనిల్ ని అడిగితే మా ఇష్టం మా దగ్గర అలానే వస్తుంది క్వింటా కాకపోతే మూడు క్వింటాలు తేడ వస్తుందని రైతుతో దురుసుగా ప్రవర్తించడని రైతు ఆందోళన వ్యక్తం చేశాడు.ఈ మోసం కారణంగా రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు. ఎంతో కష్టపడి పండించిన ధాన్యానికి సరైన ధర రావాల్సిన చోట,తూకం లోపాల వల్ల నష్టం వాటిల్లుతుండటం పై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకున్న కానీ శ్రీ వెంకటేశ్వర వెయిట్ బ్రిడ్జి తీరు మారడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే వేబ్రిడ్జ్‌పై తనిఖీలు నిర్వహించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## కేసారంలో నూతన బేతెస్థ ప్రార్ధన మందిరం ప్రతిష్ట

**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 17, మన సాక్షి:**



సూర్యాపేట మండల పరిధిలోని కేసారం గ్రామంలో బేతెస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో శుక్రవారం 14 వ బ్రాంచ్ ను గ్రామపంచాయతీ సర్పంచ్ రేఖ రమణ సతీష్, బెతస్థ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ కరుణశ్రీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాస్టర్ బి.యస్.రూబెన్, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ లు సేవకులతో కలిసి ప్రార్ధన చేశారు. ఈ సందర్భంగాగ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్ గౌడ్ ఏసుక్రీస్తు బోధనలు ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఉద్దేశంతో బేతెస్థ మినిస్ట్రీస్ నుంచి దేవుని మందిరమును మా కేసారం గ్రామం లో ప్రారంభం చేయడం పట్ల సంతోషం గా వున్నదని, చర్చికి కావాల్సిన మౌలిక వసతుల తోపాటు నీటి సౌకర్యం వీధి లైట్స్ ఏర్పాటు చేస్తామని ఆమె అన్నారు. ఈ సందర్బంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు సేవా చేయడం గొప్ప భాగ్యమని, ఈ మందిరం 14 వ బ్రాంచ్ సంఘము అనీ ఈ మందిరం ద్వారా గ్రామస్తులకు దేవుని ఆశీస్సులు పొందాలని అందరు సంతోషంగా ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమం లో సభాధ్యక్షులు ఏర్పుల క్రిస్టోఫర్, బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, చార్లెట్ ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు జాటోత్ డేవిడ్ రాజు, పాస్టర్ జయంత్ గజ్వెల్, సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు జలగం జేమ్స్, రూరల్ అధ్యక్షులు యల్క ప్రభాకర్,బొక్క ఏలీయా రాజు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

**పెన్ పహాడ్ ఏప్రిల్ 17,మన సాక్షి:**



ధాన్యం కొనుగోలు కేంద్రాలను సూర్యాపేట రెవెన్యూ డివిజనల్ అధికారి వేణు మాధవరావు శుక్రవారం మండలంలోని పెన్ పహాడ్ లో పిఎసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం, మాచారంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అనాజిపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అనంతారం పిఎసిఎస్, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించినారు. ఈ సందర్భంగా ఆర్డీవో వేణుమాధవరావు మాట్లాడుతూ ధాన్యం కాంటాలలో వేగవంతం పెంచాలని, రైతులకు ఇబ్బంది పెట్టకుండా కాంటాలు వేయాలని, ధాన్యం కాంటాలు తప్పుడు తూకాలు వేసిన, రికార్డులు సక్రమంగా లేకపోయినా, ఎటువంటి అక్రమాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. కొన్ని ధాన్యం కొనుగోలు సెంటర్లలో ధాన్యం కాంటాలు ప్రారంభించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా తేమశాతం పట్టి కాంటాలు వేసి ఎగుమతి చేయాలని ఆయన అధికారులను ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి, ఏఈఓ శ్రావణి, వివిధ గ్రామాల సీఈఓ లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పై విషం చిమ్ముతున్న బీజేపీ..!

**- డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత**

**నల్లగొండ, ఏప్రిల్ 17,మన సాక్షి:**



పార్లమెంట్లో కర్ణాటక ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ ఏర్పాటును పాకిస్తాన్ విభజనతో పోల్చాడాని నిరసిస్తూ నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో ఎంపీ దిష్టిబొమ్మ దహనం చేశారు.నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ వద్ద కాంగ్రెస్ నేతలు నల్ల రిబ్బన్లతో నిరసన చేపట్టి అనంతరం తేజస్వి సూర్య దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ ఆనాడు యూపీఏ చైర్మన్ సోనియా గాంధీ 4 కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందని 60 సంవత్సరాల కలను సాకారం చేసి ప్రజాసామ్య పై గౌరవం పెంచిన దేవత అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ నష్టం పోయిన ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఏర్పాటును చేసిన మానవత వాది అని ఆయన కొనియాడారు.నేడు బీజేపీ తెలంగాణ పై విషం చిమ్ముతుందని అనేక మంది బలిదానాలు,పోరాటాలు, త్యాగాలను అవహేళన చేస్తున్న బిజెపి తెలంగాణలో భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. నియోజకవర్గాల పునర్ విభజనపై సీఎం రేవంత్ రెడ్డి లేవనెత్తిన వాటిపై సమాధానాలు చెప్పలేక మోడీ, అమిత్ షా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. దక్షిణ భారతదేశం పై బిజెపి చూపిస్తున్న సవతి తల్లి ప్రేమపై రేవంత్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుందని అన్నారు. మహిళా బిల్లు ముసుగులో బిజెపి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ చర్చను పక్కత్రోవ పట్టిస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నేతలు ఎండి ముంతాజ్ అలీ,పేరిక వెంకటేశ్వర్లు,జిల్లాపల్లి పరమేశ్, నోముల జనార్ధన్,కోమటిరెడ్డి అంజి రెడ్డి,చింతమల్ల వెంకటయ్య, వేముల గోపీనాథ్,పగుళ్ళ రాజు, చర్లపల్లి గౌతమ్,మేకల సాగర్ రెడ్డి,అంబల హరీష్,పల్లా రవి తేజ, కాటం వెంకన్న , బోడ అరుణ్, ఇందనూరి శ్రీను,పేరిక అంజయ్య, ఈథ శేఖర్, ఎండీ అజీజ్, ఎండీ ఫిరోజ్,వినీత్, సన్నీ, కౌశిక్,జశ్వంత్, శరత్ తదితరులు పాల్గొన్నారు.....

# తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ తీయొద్దు..!

**పెన్ పహాడ్,ఏప్రిల్ 17,మన సాక్షి:**



పార్లమెంటులో బిజెపి ఎంపీ తేజస్వి మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు అన్నారు. పార్లమెంటు నిండు సభలో బిజెపి ఎంపీ తేజస్వి తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బ తినే విధంగా మై మరిసి బరితెగించి మాట్లాడడం ఆంధ్ర తెలంగాణ విడిపోతే ఇండియా పాకిస్తాన్ తో పోల్చటం హేయమైన చర్య తెలంగాణ ప్రజలు తమ ప్రాణాలను ప్రాణంగా పెట్టి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బిజెపి ఎంపీ తేజస్వి తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పకపోతే బిజెపి పార్టీ తెలంగాణ ప్రాంతంలో పుట్టగతులు ఉండవని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజల పక్షాన ఉద్యమకారుల ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణ ప్రజల మనోభావాలను దెబ్బతీయాలని చూస్తే తెలంగాణలో వారికి తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నదేవరా సతీష్, అన్నదేవర వెంకన్న, గడ్డం వెంకన్న, బెల్లంకొండ వెంకన్న, కృష్ణ చారి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రాథమిక పాఠశాలలో దొంగలు బీభత్సం..!

**తుంగతుర్తి, ఏప్రిల్ 17, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలలో గడచిన కొంతకాలంగా మండలంలో కొన్ని గ్రామాలలో రాత్రివేళలే కాక పగటి వేళలో కూడా తాళం వేసిన ఇంట్లో తాళాలు పగలగొట్టి చోరీలకు దొంగలు భారీగా సొత్తును సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలో కొన్ని నెలల నుండి కొన్ని గ్రామాలలో రాత్రి వేళల్లో తాళాలు పగలగొట్టి ఇంట్లో వారు లేనిది చూసి వారి ఇండ్లలో ఇత్తడి వస్తువులను వెండి వస్తువులను అపహరించడం జరుగుతుందని పలు గ్రామాల ప్రజలు పోలీస్ స్టేషన్లు సంప్రదించిన కానీ ఇంతవరకు దొంగలు మాత్రం దొరకడం లేదు ఇకపోతే తుంగతుర్తి పట్టణంలో పోలీస్ స్టేషన్కు కూతవేటు దూరంలోనే ప్రాథమిక పాఠశాల లోపల హెచ్ఎం రూమ్ తాళాలను పగలగొట్టి బీరువాలను పగలగొట్టి అందులో ఉన్న కాగితాలను చిందరవందంగా చేసి వారికి రాత్రి వేళలో పాఠశాల గదులను వాడుకొని వారి ఇష్టం వచ్చిన రాతలు బోర్డు మీద రాసి పాఠశాలలోని రూములను చిందరవందంగా చేసి ఒక సైకో దొంగలాగా చేస్తూ ఉన్నారని గత రెండు రోజుల క్రితం తుంగతుర్తి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పోలీస్ స్టేషన్లో అప్లికేషన్ ఇవ్వడం దొంగలు బీభత్సంగా మా పాఠశాల తాళాలు రూములతోలాలు పగలగొట్టి మా పాఠశాల బీరువాలు బుక్స్ నోట్స్ లను చిందరవందంగా చేసి వెళ్లారని మాకు దొంగలతో భయం అవుతుందని వారు రాతపూర్వకంగా పోలీస్ స్టేషన్లో కేసు పెట్టడం జరిగింది. ఈ పాఠశాల ఉపాధ్యాయులు రఘుపతి గురువారం ఉదయం పాఠశాలకు రాగానే తాళం పగలగొట్టి ఉండగా భయభ్రాంతికి లోనైనాడు లోపలికి వెళ్లి పరిశీలించగా చిందరవందరంగా రికార్డులు పడి ఉండడం గమనించాడు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో చుట్టూ గోడలు ఆ పక్కనే ప్రజల ఇండ్లలో ఉన్నప్పటికీ గుర్తు తెలియని ఆగంతకుడు వచ్చి కాలం పగలగొట్టి బోర్డుపై విస్తృతమైన బొమ్మలు వేసి ఏది ఏమైనా పోలీస్ స్టేషన్ ఉంది దొంగతనం జరగడం పట్ల పలువురు గుసగుసలు విమర్శించుకుంటున్నారు.ఇప్పటికైనా గ్రామంలో మండలంలో దొంగతనాలపై నిఘా పెంచి దొంగల బీభత్సాన్ని అరికట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# గోల్డెన్ అవర్ లో సహాయపడిన వారికి రహవీర్ పథకం ద్వారా నగదు బహుమతులు..!

**- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,మన సాక్షి :**



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక ఏఆర్సి ఫంక్షన్ హాల్లో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఐదవ రోజు 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించవచ్చని పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే ప్రమాదాల్లో ప్రాణ నష్టం జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని హెచ్చరించారు. గత ఏడాది జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో సుమారు 350 మంది మృతి చెందగా, వారిలో 90 శాతం మంది హెల్మెట్ ధరించని వారేనని తెలిపారు.అవగాహన కార్యక్రమాల అనంతరం హెల్మెట్ లేనివారిపై జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. గత ఏడాది మిర్యాలగూడ డివిజన్లో 93 మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు.అలాగే ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగితే తక్షణమే 100 లేదా 108 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే మొదటి గంటను 'గోల్డెన్ అవర్' అని పిలుస్తారని, ఈ సమయంలో బాధితులకు తక్షణ వైద్యసేవలు అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వివరించారు.ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు.రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి రహవీర్ పథకం ద్వారా మొదటిసారి రూ.25,000, రెండోసారి రూ.50,000, మూడోసారి రూ.1 లక్ష వరకు పరిహారం అందిస్తారని తెలిపారు. ఇటీవల జిల్లాలో వెంకన్నకు రూ.25 వేల పరిహారం అందిన విషయాన్ని కూడా వెల్లడించారు. రోడ్డు ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలిస్తే పోలీసులతో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు పెరుగుతున్నందున ట్రాఫిక్ సిబ్బంది సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రోడ్డు ప్రమాదాల్లో బాధితులకు సహాయం అందించడంలో పోలీస్ కేసులు అవుతాయని భయపడుతున్న ప్రజలకు ప్రభుత్వం భరోసా కల్పించాలని సూచించారు. మిర్యాలగూడ పట్టణంలోని హైవేల వెంట ఉన్న మద్యం దుకాణాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే మిర్యాలగూడలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడానికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. హెల్మెట్ లేనివారికి జరిమానాలు విధించడం కంటే, హెల్మెట్ కొనుక్కొని వస్తేనే వాహనం ఇవ్వాలని ప్రజల్లో చైతన్యం తీసుకురావడం అవసరమని అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రమాదంలో గాయపడిన వారికి ఇవ్వవలసిన ప్రథమ చికిత్స విధానాలను ప్రదర్శన ద్వారా చూపించి ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం రోడ్డు భద్రతానిబంధనలు పాటించే విధంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు, వన్ టౌన్ సీఐ నాగభూషన్, టూ టౌన్ సీఐ సోమనరసయ్య, రూరల్ సీఐ పీఎన్డీ ప్రసాద్, మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరు సుధాబాలకృష్ణ, ఆర్టీవో, ఆర్టీసీ డీఎం, వైద్యాధికారులు, డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలి

**గుర్రంపోడు ,ఏప్రిల్ 17,మన సాక్షి :**



విఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇప్పించాలని వీఆర్ఏల వారసులు శుక్రవారము మండలంలోని గుర్రంపోడు తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎన్.కరుణశ్రీకి వినతి పత్రం అవదజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2020 సెప్టెంబర్ 9న గత ప్రభుత్వం అసెంబ్లీలో వీఆర్ఏలకు పేస్కేల్, వారసులకు ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించింది. ఆ హామీలను అమలు చేయాలని వీఆర్ఏలు రాష్ట్రవ్యాప్తంగా 80 రోజుల పాటు దీర్ఘకాలిక సమ్మె పోరాటం ఫలితంగా గత ముఖ్యమంత్రి కేసీఆర్ రెవెన్యూ అధికారుల సమక్షంలో వీఆర్ఏ జెఏసి నాయకులతో చర్చలు జరిపి జీఓ నెం. 81, 85లను విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20,555 మంది వీఆర్ఏ డిగ్రీ చదివిన వారిని జూనియర్ అసిస్టెంట్స్, ఇంటర్ చదివిన వారిని రికార్డు అసిస్టెంట్స్, పదవ తరగతి లోపు చదివిన వారిని ఆఫీస్ సబార్డినేటర్స్, రెవెన్యూ శాఖతో పాటు, మున్సిపల్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, విద్యా, వైద్య తదితర శాఖల్లో ఉన్న ఖాళీల్లో 18,758 మంది వీఆర్ఏలకు ప్రభుత్వం పోస్టింగ్లు ఇచ్చింది. మిగతా 3,797 మంది వీఆర్ఏ వారసులకు ఉద్యోగ ఉత్తర్వులు ఇవ్వకుండా గత 2 సంవత్సరాలలుగా ప్రభుత్వం కాలయాపన చేసింది. జీఓ నెం. 81, 85 ప్రకారం వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు వస్తాయనే ఆశతో 2 సంలుగా ఎదురు చూస్తున్నాము. జీఓలు ఇచ్చిన తర్వాత ఉద్యోగం రాకపోతుందా అని కొందరు, తండ్రిఉద్యోగం కోసం అన్నదమ్ములకు ఉన్న అర ఎకరం, ఎకరం భూమిని రాసి ఇచ్చారు. కొత్తగా ఉద్యోగాలు ఇవ్వాల్సిన పని లేకుండా తండ్రుల స్థానంలో వారి వారసులకు అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడమే ప్రభుత్వం చేయాల్సిన పని. ప్రభుత్వానికి భారం కూడా పెద్దగా పడదు. కావున 61 సంలు వయస్సు పైబడిన 3,797 మంది విఆర్ఏల వారసులకు వారి తండ్రి స్థానంలో ఉద్యోగ ఉత్తర్వులు ఇచ్చి, దళిత, బలహీనవర్గాలకు చెందిన విఆర్ఏల కుటుంబాలను ఆదుకోగలరని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల వారసులు గోగు ఆంజనేయులు, తూటిపల్లి అయోధ్య, తూటిపలల్లి కృష్ణ, గుండెబోయిన రాంభిక్షం, మేడి వెంకన్న, గోడుగు పిచ్చమ్మ, సంకటి పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ గ్రామాన్ని ఎంపీడీవో తనిఖీ




**తుర్కపల్లి,ఏప్రిల్ 17,మన సాక్షి:**

తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు.గ్రామంలో మంచినీళ్ల ట్యాంకులను పరిశీలించారు. వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని అన్నారు. సర్పంచ్ సోన్నాయిల రఘు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి ట్యాంకు మరమ్మత్తులు చేయించాలని కోరడంతో ఎంపీడీవో సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సాయి, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు..

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

**తుర్కపల్లి ,ఏప్రిల్ 17,మన సాక్షి:**



తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు ఉద్యోగుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రవికుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ జూన్ 2 వ తేదీ నాటికి పిఆర్సి అమలు పరచాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ క్లియర్ చేయాలని, ప్రకటిత ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ తక్షణమే అమల్లోకి తెస్తూ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులను జారీ చేయాలని, సిపిఎస్ రద్దుచేసి, ఓపిఎస్ విధానంను పునరుద్ధరించాలని, 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపిసి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులతో పాటు పెండింగ్ డి ఏ లను విడుదల చేయాలని , గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని, తెలంగాణ రెండవ పిఆర్సిని శివశంకర్ కమిటీ నుండి తెప్పించుకుని, 51 శాతం ఫిట్మెంట్ వెంటనే అమలు చేయాలని, ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీం వెంటనే అమలు చేయాలని, 13 వేలకు పైగా ఉన్న ఉద్యోగుల పెన్షన్ల పెండింగ్ బిల్లులను ఏక మొత్తంలో ఒక్కసారిగా విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు...

# సాదా బైనామ ఫైల్స్ ను త్వరగతిన పూర్తి చేయాలి

**పెన్ పహాడ్ ఏప్రిల్ 17,మన సాక్షి:**



భూభారతి సాదా బైనామా ఫైల్స్ ను త్వరగతిను పరిశీలన పూర్తి చేయాలని ఆర్డిఓ వేణుమాధవ రావు అన్నారు.పెన్ పహాడ్ తాసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం సూర్యాపేట డివిజనల్ ఆఫీసర్ వేణుమాధవరావు ఆకస్మికంగా తనిఖీ చేసి సాదా బైనామ భూభారతి ఫైల్స్ను తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని భూభారతి, సాదా బైనామా పెండింగ్ లో ఉన్న ఫైల్స్ ను త్వరగా పరిశీలన పూర్తి చేసి రెవిన్యూ డివిజనల్ కార్యాలయానికి పంపించాలని ఆదేశించినారు. పలు రకాల పనులపై తాసిల్దార్ కార్యాలయానికి వస్తున్న ప్రజల ప్రజల సమస్యలను త్వరగా జాప్యం చేయకుండా పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రాధా, ఆర్ఐ రంజిత్ రెడ్డి, అజిజ మునిస బేగం, గ్రామ పాలన అధికారులు యాదగిరి, గురుస్వామి, మధు, దయాకర్, పిచ్చమ్మ, చంద్రకళ , ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి




**తుంగతుర్తి,ఏప్రిల్ 17, మన సాక్షి:**

తుంగతుర్తి మండలంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఈరోజు మధ్యాహ్న సమయంలో ఉద్యోగస్తులు నిరసన వ్యక్తం చేస్తూ పలు సంఘాల ఉద్యోగస్తులు పాల్గొని మాట్లాడుతూరాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్లోనే ఉన్నాయి.ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. దీంతోనే పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేడు భోజన విరామ సమయంలో డివిజన్, మండల కేంద్రాలలో ఆర్డీఓలకు, తహశీల్దార్లకు వినతిపత్రాలను ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) నాయకులు అదనపు తాసిల్దార్ బి. కంట్ల మహే. ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు పర్వతం సంధ్యారాణి మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి రుద్ర దేవేందర్ సైదులు పుల్లయ్య పెన్షన్స్ పలు సంఘాల ఉపాధ్యాయులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.